


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
02 డిసెంబర్, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




## మునుగోడు అభివృద్ధికి మేం కట్టుబడి ఉన్నాం

**పలు శాఖల ద్వారా 1,544 కోట్లతో ప్రణాళికలు**

**త్వరలో వంద పడకల దవాఖాన నిర్మాణం**

**చండూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేస్తాం**

**నాలుగు ప్రదేశాల్లో హ్యాండ్లూం క్లస్టర్ల ఏర్పాటు**

**ఏడాదిలోపు అన్ని పనుల పూర్తికి చర్యలు**

నల్లగొండ : మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్‌ను ఆదరించి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 స్థానాలకు 12 చోట్ల గెలిపించిన నల్లగొండ జిల్లాను గుండెల్లో పెట్టుకొంటామని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. మునుగోడు ఎన్నిక ప్రచార సభలో చెప్పిన విధంగా మునుగోడుతోపాటు నల్లగొండ జిల్లాకు అన్ని రకాలుగా

- మిగతా 9వ పేజీలో

### కుట్రను భగ్నం చేసినందుకే..

# బీజేపీ కక్ష సాధింపులు

**బీజేపీ చౌకబారు రాజకీయాలు**

**రాష్ట్రాల్లో ప్రజాస్వామికంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను పడగొట్టి బీజేపీ అడ్డదారుల్లో అధికారంలోకి**

**::: ఎమ్మెల్సీ కవిత**



హైదరాబాద్ : భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుపై సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన భారతీయ జనతా పార్టీని గడగడలాడించిందని, దీన్ని జీర్ణించుకోలేని బీజేపీ చౌకబారు రాజకీయాలకు తెరతీసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్రను భగ్నం చేసి ప్రజల ముందు ఉంచామని, దీంతో కక్ష సాధింపులు పాల్పడుతోందని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తన నివాసం వద్ద గురువారం విలేకరులతో మాట్లాడారు. దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేళ్లలో తొమ్మిది రాష్ట్రాల్లో ప్రజాస్వామికంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను పడగొట్టి బీజేపీ అడ్డదారుల్లో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నిక జరిగినా ఒక సంవత్సరం ముందు మోదీ వచ్చేకన్నా ముందు.. ఈడీ వచ్చివెళ్లడం గమనిస్తున్నామని చెప్పారు. ఇదేమీ కొత్త విషయం కాదని, గత కొన్నేళ్లుగా దేశ ప్రజలు ఈ పరిణామాలను గుర్తిస్తూనే ఉన్నారని అన్నారు. వచ్చే ఏడాది తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి రాష్ట్రానికి మోదీ కన్నా ముందు ఈడీ వచ్చిందని స్పష్టం చేశారు. 'నా మీద కావచ్చు, మన మంత్రులు, ఎమ్మెల్యే మీద కావచ్చు ఈడీ, సీబీఐ కేసులు పెట్టడం అన్నది భారతీయ జనతా పార్టీ యొక్క హీనమైె, నీచమైన రాజకీయ ఎత్తుగడ తప్పా ఇందులో ఏమీ లేదు. దాన్ని మనం పట్టించుకోనవసరం లేదు. అయోమయానికి గురికావాల్సిన అవసరం అంతకన్నా లేదు' అన్నారు. ఎలాంటి విచారణ ఎదుర్కొనేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. కేంద్ర సంస్థలు వచ్చి ప్రశ్నలు అడిగితే తప్పకకుండా సమాధానాలు చెబుతామని, కానీ మీడియాలో లీకులు ఇచ్చి నాయకులకున్న మంచిపేరును చెడగొట్టాలని చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడుతారని స్పష్టం చేశారు. బీజేపీ చౌకబారు ఎత్తుగడలను ప్రజలు తిప్పికొడుతారని అన్నారు. రాజకీయ పంథాను మార్చుకోవాలని ప్రధాని మోదీకి కవిత హితవు పలికారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రజల వద్దకు వెళ్లి వాళ్లకు ఏం చేస్తా చెప్పుకొని గెలువాలి కానీ ఈడీ, సీబీఐలను ప్రయోగించి గెలవాలనుకుంటే కుదరదని స్పష్టం చేశారు. మరీ ముఖ్యంగా అత్యంత చైతన్యం కలిగిన తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి సాధ్యపడదని తేల్చిచెప్పారు. 'కాదూ కూడదు.. అది చేస్తాం.. ఇది చేస్తాం.. జైలులో పెటుతామంటే.. పెట్టుకో.. ఏమైతది ? భయపడేదేముంది. ఏం చేస్తారు? ఎక్కువలో ఎక్కువ ఏం చేస్తారు %ా% ఉరి ఎక్కిస్తరా ? ఎక్కువలో ఎక్కువ అయితే జైలులో పెడుతారు అంతే కదా.. జైల్లో పెట్టుకోండి' అని స్పష్టం చేశారు. ప్రజల అండ ఉన్నంతకాలంలో ఎవరికీ ఏమి ఇబ్బందిరాదని అన్నారు. బీజేపీ ఎన్ని చేసినా ప్రజలకు సేవడాన్ని విరమించబోమని, బీజేపీ వైఫల్యాలను ఎండగట్టడాన్ని ఆపబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం ప్రగతి పథంలో నడుస్తోందని, అలాంటి ప్రభుత్వాన్ని పడగొట్టడానికి చేసిన కుట్రను ప్రజలు గమనించారని తెలిపారు. ఆ కుట్రను ప్రజల ముందు ఉంచినందుకు తన పైనే కాకుండా తమ మంత్రులు, ఎమ్మెల్యేలపై ఈడీ, సీబీఐ ప్రయోగిస్తున్నారని తెలిపారు. తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.



## కేటీఆర్ భార్యది ఆంధ్రా కాదా?

- F మీకో న్యాయం.. మాకో న్యాయమా?
- F నేను ముమ్మాటికీ తెలంగాణ బిడ్డనే
- F ఈ గడ్డకు సేవ చేయడం నా బాధ్యత
- F నా గతం ఇక్కడే.. భవిష్యత్తూ ఇక్కడే
- F డిక్టేటర్ తరహాలో సీఎం కేసీఆర్ పాలన
- F అవినీతిపై నేను నిలదీస్తే రెచ్చగొట్టినట్టా?
- F కేసీఆర్ తిట్లతో పోలిస్తే నా మాటలెంత?
- F మీడియాతో వైఎస్సార్‌టీపీ చీఫ్ షర్మిల
- F పోలీసుల తీరుపై గవర్నర్‌కు ఫిర్యాదు

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ/బేగంపేట, డిసెంబరు 1: "మాట్లాడితే నేను ఆంధ్రా వ్యక్తినని అంటున్నారు.. మరి కేటీఆర్ భార్య ఆంధ్రా వాసి కాదా? కేటీఆర్ భార్యను గౌరవించినప్పుడు.. నన్ను ఎందుకు గౌరవించరు. మీకో న్యాయం.. మాకో న్యాయమా? మీరు చేస్తే సంసారం. పక్కనోడు చేస్తే వ్యభిచారమా? ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నా. నేను ఇక్కడే పెరిగాను..

- మిగతా 2వ పేజీలో



## డ్రగ్స్ దందాలో ఐదుగురు ఎమ్మెల్యేలు

### ఈ కేసులో మంత్రి కేటీఆర్‌కూ పాత్ర

**దోషుల్ని వదలం.. అక్రమ దందాల్లో సీఎం కేసీఆర్ కుటుంబం**

**కవితకు శిక్ష ఖాయం.. ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్**

నిర్మల్, డిసెంబరు 1: 'సంచలనం సృష్టించిన బెంగళూరు డ్రగ్స్ కేసు ఏమైంది? ఈ కేసును నీరుగార్చిందెవరు? ఈ కేసులో రాష్ట్రంలోని ఐదుగురు ఎమ్మెల్యేల పాత్ర ఉంది. మరుగున పడిన ఈ వ్యవహారం పై విచారణ చేపట్టాలి. లేదంటే మేమే

- మిగతా 2వ పేజీలో

## కొత్తగా 3,897 వైద్య కొలువులు



**వచ్చే ఏడాది ఏర్పాటు చేసే 9 మెడికల్ కాలేజీల కోసం**

**కాలేజీ, అనుబంధ ఆస్పత్రికి 433 పోస్టుల చొప్పున..**

**ప్రొఫెసర్ల పోస్టులే 990.. మిగతావి నర్సింగ్, ఫార్మసీ విభాగాల్లో..**

**'ఆరోగ్య తెలంగాణ' దిశగా అడుగులు: మంత్రి హరీశ్ రావు**

హైదరాబాద్, డిసెంబరు 1: వచ్చే సంవత్సరం రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న తొమ్మిది కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలు, వాటి అనుబంధ జనరల్ ఆస్పత్రుల కోసం ప్రభుత్వం 3,897 పోస్టులను మంజూరు చేసింది. వివిధ కేటగిరీలకు సంబంధించి కాలేజీకి 433 చొప్పున పోస్టులను మంజూరు చేసింది. ప్రధానంగా ప్రొఫెసర్, అసోసియేట్

- మిగతా 2వ పేజీలో



### ఎమ్మెల్యేల కొనుగోలు కేసు..

## ఆ ముగ్గురికి బెయిల్!

**హైకోర్టు నిర్ణయం**

**నెల రోజులకు పైగా జైల్లో ఉన్న నందకుమార్, రామచంద్ర భారతి, సింహయాజి**

**బెయిల్ వచ్చినా.. జైల్లోనే ముగ్గురు**

**ష్యూరిటీలు సమర్పించడంలో ఆలస్యం**

**నేడు జైలు నుంచి విడుదలయ్యే అవకాశం**

- 2లో

## మంత్రి గంగుల, ఎంపీ వద్దిరాజును ప్రశ్నించిన సీబీఐ



న్యూఢిల్లీ : నకిలీ సీబీఐ ఆఫీసర్ శ్రీనివాస్ కేసులో మంత్రి గంగుల కమలాకర్, ఎంపీ వద్ది రాజు రవిచంద్ర (గాయత్రి రవి) సీబీఐ విచారణకు హాజరయ్యారు. గురువారం ఉదయం ఢిల్లీలోని తెలంగాణ భవన్?కు వచ్చిన నేతలిద్దరూ.. అక్కడి నుంచి సీజీఓ క్లాంప్లెక్స్ ఏరియాలోని సీబీఐ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. సాక్షులుగా హాజరైన వీళ్లిద్దరినీ ఉదయం 11 గంటల నుంచి దాదాపు ఎనిమిదిన్నర గంటల పాటు సీబీఐ అధికారులు విచారించారు. ఒక ఐపీఎస్, ఇద్దరు సీఐలతో కూడిన బృందం ప్రశ్నల వర్షం కురిపించింది. వీళ్లిద్దరినీ వేర్వేరుగా, నిందితుడితో కలిపి విచారించి స్టేట్ మెంట్లు రికార్డు చేసింది. ముఖ్యంగా శ్రీనివాస్ తో ఉన్న సంబంధం ఏంటి? ఎప్పటి నుంచి పరిచయం ఉంది? ఎప్పుడెప్పుడు కలిశారు? ఏం మాట్లాడుకున్నారు? అతనికి ఏమైనా డబ్బులిచ్చారా? అని ఆరా తీసినట్లు తెలిసింది. శ్రీనివాస్ ఫోన్‌లో దొరికిన పలు ఫొటోలు, కాంటాక్ట్ నంబర్ల గురించి అడిగినట్లు సమాచారం. ఇటీవల మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో శ్రీనివాస్‌ను ఎందుకు సన్మానించారని, గ్రానైట్ అసోసియేషన్ నుంచి విలువైన గిఫ్టులను ఎందుకు ఇచ్చారని ప్రశ్నించినట్లు తెలిసింది.

### రెండుసార్లు కలిశాం: గంగుల

శ్రీనివాస్ తమకు కేవలం మున్నురు కాపు బిడ్డగా, ఐపీఎస్ అధికారిగా మాత్రమే తెలుసునని గంగుల తెలిపారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "శ్రీనివాస్?ను వారం కింద

- మిగతా 2వ పేజీలో

## చమురు ధర తగ్గినా ఆగని దోపిడీ

**ద్రవ్యోల్బణంతో కష్టాల్లో ప్రజలు..**

**పన్నుల వసూళ్లలో ప్రధాని బిజీ**

**కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గే ధ్వజం**

- 2లో



# జైల్లో పెడతారా? పెట్టుకోండి!

హైదరాబాద్/బంజారాహిల్స్, డిసెంబరు 1: ఈడీ, సీబీఐ బెదిరింపులకు భయపడేది లేదని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీజేపీవి నీచమైన రాజకీయ ఎత్తుగడలని ఆరోపించారు. అధికారంలోకి రావడానికి ఆ పార్టీ అడ్డదారిలో ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పేరు కూడా ఉండడంతో తొలిసారిగా ఆమె గురువారం మీడియా ముందుకు వచ్చారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యయుతంగా ప్రజలకు ఏంచేస్తారో చెప్పి అధికారంలోకి రావాలని.. ప్రత్యర్థి పార్టీలపై ఈడీ, సీబీఐలను ప్రయోగించి గెలవాలనుకోవడం సరికాదని అన్నారు. చైతన్యం కలిగిన తెలంగాణలో బీజేపీ ఆటలు సాగవని స్పష్టం చేశారు. "కక్షసాధింపు చర్యగా నన్ను జైల్లో పెడతారా? పెట్టుకోండి. భయపడేది లేదు. మీరింకా ఏం చేస్తారు? ఉరి ఎక్కిస్తారా? ఎక్కించండి. ప్రజల అండ ఉన్నంత కాలం, వారి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నంత కాలం మాకే ఇబ్బందీ ఉండదు" అని కవిత వ్యాఖ్యానించారు. బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజా సేవను విరమించబోమని, బీజేపీ వైఫల్యాలను ఎండగట్టడం కూడా ఆపబోమని చెప్పారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుపై సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన బీజేపీని గడగడలాడించిందని, అందుకే టీఆర్ఎస్ మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులపై ఈడీ, సీబీఐని ఉసిగొల్పుతున్నారని ఆరోపించారు. వారి కేసులకు భయపడేది లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్రను భగ్నం చేసి ప్రజల ముందు ఉంచినందుకే తమపై బీజేపీ కక్షసాధింపు చర్యలకు దిగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో మోదీ సర్కారు అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లవుతోందని.. ఈ సమయంలో 9 రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను పడగొట్టి బీజేపీ అడ్డదారిలో అధికారం చేపట్టిందని దుయ్యబట్టారు. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో మోదీ కంటే ముందు ఈడీ వస్తోందన్నారు. వచ్చే ఏడాది తెలంగాణలో శాసనసభ ఎన్నికలు ఉన్నందున ఇప్పుడు ఈడీ ఇక్కడికి వచ్చిందని ఆరోపించారు. రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని అంత సీరియస్‌గా తీసుకోవడం లేదని తెలిపారు. దేశంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారన్నారు. మీడియాలో లీకులు ఇచ్చి నేతలకు ఉన్న మంచి పేరు చెడగొట్టాలని ప్రయత్నిస్తే ప్రజలు తిప్పికొడతారని చెప్పారు. ప్రధాని మోదీ తన పంథా మార్చుకోవాలని సూచించారు. "నా మీద, మన రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల మీద ఈడీ, సీబీఐ కేసులు పెట్టడం బీజేపీ నీచ రాజకీయ ఎత్తుగడ. దాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని కవిత పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు అయోమయానికి గురి కావాల్సిన అవసరం లేదన్నారు.

**ఉదయం నుంచి హైడ్రామా**

లిక్కర్ వ్యాపారి అమిత్ అరోరా రిమాండ్ రిపోర్టులో ఎమ్మెల్సీ కవిత పేరు కూడా ప్రస్తావించడంతో గురువారం బంజారాహిల్స్ రోడ్డు నంబరు 14లోని ఆమె నివాసం వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. వివిధ నియోజకవర్గాల నుంచి టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ఆమె నివాసానికి చేరుకున్నారు. కవితకు అనుకూలంగా నినాదాలు చేశారు. 4 గంటల పాటు అక్కడ హడావుడి కొనసాగింది.

# 9,168 గ్రూపు-4 పోస్టులు

(మొదటి పేజీ తరువాయి)



అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపిక ప్రక్రియలో ఇంటర్వ్యూలు ఉండవు. పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగానే ఎంపిక చేస్తారు. కేటగిరీల వారీగా రిజర్వేషన్లను అమలు పరుస్తారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్, కొత్తగా పెంచిన ఎస్టీ రిజర్వేషన్‌ను కూడా అమలు పరచనున్నారు.

**అసిస్టెంట్ ఇంజనీర్ల అభ్యర్థులకు ఎడిట్ ఆప్షన్!**

అసిస్టెంట్ ఇంజనీర్లు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, టెక్నికల్ ఆఫీసర్స్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్స్ వంటి పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎడిట్ అప్షన్ల అవకాశాన్ని కల్పించారు. ఈ మేరకు గురువారం టీఎస్‌పీఎస్సీ అధికారులు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసకున్న అభ్యర్థులు ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు తమ వివరాలను ఎడిట్ చేసుకోవచ్చని సూచించారు.

**ఇదే నెలలో మరిన్ని నోటిఫికేషన్లు!**

ఈ నెలలో మరిన్ని పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లను జారీ చేయనున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ కసరత్తును చేపట్టింది. 783 గ్రూపు-2 పోస్టులు, 1373 గ్రూపు-3 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతించింది. వీటికి నోటిఫికేషన్‌ను జారీ చేయాల్సి ఉంది. వెయ్యి వరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టాల్సి ఉంది. డిసెంబరు 31వ తేదీలోపు అన్ని రకాల నోటిఫికేషన్లను జారీ చేయాలని కమిషన్ అధికారులు భావిస్తున్నారు. ఈ పోస్టుల భర్తీని కూడా రాత పరీక్ష ద్వారానే చేపట్టనున్నారు.

**గ్రూపు-4 ఉద్యోగాల ఖాళీల వివరాలు**

**శాఖ పేరు ఖాళీల సంఖ్య: వ్యవసాయం, సహకారం 44, పశు సంవర్థక 2, వెనుకబడిన తరగతుల సంక్షేమం 307, పౌర సరఫరాలు 72, విద్యుత్తు 2, అడవులు, పర్యావరణం 23, ఆర్థిక 255, సాధారణ పరిపాలన 5, వైద్య ఆరోగ్యం 338, ఉన్నత విద్య 742, హోం శాఖ 133, పరిశ్రమలు, వాణిజ్యం 7, సాగునీటి పారుదల 51, శాఖ పేరు ఖాళీల సంఖ్య, కార్మిక ఉపాధి కల్పన 128, మైనారిటీ సంక్షేమం 191, పురపాలక, పట్టణాభివృద్ధి 2,701, పంచాయతీరాజ్ 1,245, ప్రణాళిక 2, రెవెన్యూ 2077, షెడ్యూల్డు కులాల అభివృద్ధి 474, పాఠశాల విద్య 97, రవాణా, రోడ్లు భవనాలు 20, గిరిజన సంక్షేమం 221, మహిళా శిశు సంక్షేమం 18, యువజన సర్వీసులు, పర్యాటకం 13, మొత్తం 9,168**

# తెలంగాణ సిట్ పై బీజేపీకి నమ్మకం లేదు

**సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి**

**బి ఎల్ సంతోష్ జాతీయ వాది, దేశభక్తుడు**

**బిజెపి రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్ రెడ్డి**



రంగారెడ్డి, వార్తా మిర్రర్ : తెలంగాణ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్ ) పై భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) నమ్మకం లేదని మహేశ్వరం నియోజకవర్గ, బిజెపి రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సిట్ ఆర్ఎస్ఎస్ అగ్రనేత బిఎల్ సంతోష్ కు సిఆర్పిసి 41%ూ% కింద నోటీసులు జారీ చేసింది. అయినా, బిఎల్ సంతోష్ విచారణకు హాజరు కాకపోవడం పట్ల, టిఆర్ఎస్ నాయకత్వం తీవ్రంగా విమర్శిస్తోంది. ఈ నేపథ్యంలో కొలన్ శంకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ సిట్ కాకుండా, సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని బిజెపి మొదటి నుంచి డిమాండ్ చేస్తుందని గుర్తు చేశారు. బిఎల్ సంతోష్, సిట్ విచారణకు హాజరు కావలసిన అవసరం లేదన్నారు. దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన వ్యక్తి బిఎల్ సంతోష్ అని, జాతీయ భావాలు కలిగిన నాయకుడని కొలన్ శంకర్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఉన్న బిఎల్ సంతోష్ కు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంతో అసలు సంబంధమే లేదని అన్నారు. అటువంటప్పుడు ఆయన విచారణకు హాజరు కావలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా డ్యూయల్ సంతోష్ ని ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.



## బారసాల వేడుకల్లో చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి

రంగారెడ్డి, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి ఎస్ ఎన్ శ్రీనివాస్ రావు మనవరాలు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు స్వరూప్ రాజ్ కుమార్తె బారసాల వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. గడ్డిన్నారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల వెంకటేష్ యాదవ్, ఆర్ కే పురం డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు లిచిలుక ఉపేందర్ రెడ్డి, బండి మధుసూదన్ రావు , శ్రీకాంత్ రెడ్డి, విప్లవ రెడ్డి జంహాగిర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల కొనుగోలు కేసు.. ఆ ముగ్గురికి బెయిల్!

హైదరాబాద్, డిసెంబరు 1 : టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు ప్రయత్నం కేసులో నెల రోజులకు పైగా జైల్లో ఉన్న మొదటి ముగ్గురు నిందితులు రామచంద్ర భారతి, నందకుమార్, సింహయాజీలకు హైకోర్టులో ఊరట లభించింది. వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి తమకు బెయిల్ మంజూరు చేయాలని ముగ్గురు నిందితులు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ చిల్లకూరు సుమలత ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్, న్యాయవాదులు ఐ.రామారావు, కె.వాసుదేవరాజు వాదనలు వినిపించారు. ఈ కేసులో పిటిషనర్‌లు తొలుత అక్టోబరు26న అరెస్ట్ అయ్యారని, 27న దిగువ కోర్టు రిమాండ్ చేయడానికి అంగీకరించకపోవడంతో విడుదలయ్యారని ప్రస్తావించారు. ముగ్గురినీ లొంగిపోవాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించడంతో అక్టోబరు29 నుంచి వారు జైల్లో ఉన్నారని గుర్తు చేశారు. బెయిల్ దరఖాస్తులను దిగువ కోర్టు తిరస్కరించిందని తెలిపారు. పిటిషనర్లపై పెట్టిన కేసులన్నీ ఏడేళ్ల కంటే తక్కువ శిక్షలు పడే కేసులని ప్రస్తావించారు. సీఆర్పీసీ 41ఏ కింద వారికి నోటీసు ఇవ్వలేదు కాబట్టి నిందితులు బెయిల్‌కు అర్హులని పేర్కొన్నారు. నిందితులు 22 రోజులుగా జైల్లో ఉన్నారని, వారి బెయిల్ పిటిషన్‌లను వేగంగా పరిష్కరించాలని స్వయంగా సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. వారిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు చెల్లదని, దానికి ఎలాంటి ఆధారమూ లేదని చెప్పారు. మొత్తం దర్యాప్తు ముగిసిందని, మెటీరియల్ అంతా పోలీసుల స్వాధీనంలో ఉందని, ఆధారాలను తారుమారు చేసే అవకాశం లేనందున పిటిషనర్లు బెయిల్‌కు అర్హులని చెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీవీ రమణారావు ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తూ.. నిందితులు ముగ్గురు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రయత్నించారని ఆరోపించారు. రామచంద్రభారతి మరో రెండు క్రిమినల్ కేసుల్లో, నందకుమార్ పది క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్నారని ప్రస్తావించారు. పోలీసుల కళ్లముందు జరిగిన నేరం కాబట్టి 41ఏ నోటీసు ఇచ్చే ఆస్కారమే లేదని, అరెస్ట్ తప్ప మరోమార్గం లేదని తెలిపారు. నిందితులు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు రూ.250 కోట్ల లంచం ఇవ్వజూపారని, వారి వద్ద వేర్వేరు పేర్లతో పాస్‌పోర్ట్‌లు, ఆధార్‌లు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకుని దేశం విడిచి పారిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం నిందితుల వద్ద ఇంకా సీజ్ చేయడానికి ఏ మెటీరియల్ లేదని అభిప్రాయపడింది. వారు తదుపరి నేరంలో భాగస్వాములు కావడానికి, దర్యాప్తులో జోక్యం చేసుకోవడానికి అవకాశం కూడా లేదని చెప్పింది. నెల రోజులకు పైగా జైల్లో ఉన్నందున బెయిల్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. నిందితులు రూ.3లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్లు ఇవ్వాలని, ఒక్కొక్కరికీ ఇద్దరి చొప్పున షూరిటీలు ఇవ్వాలని తెలిపింది. పాస్‌పోర్ట్‌లను పోలీసులకు అప్పగించాలని, దర్యాప్తునకు సహకరించాలని, దేశాన్ని విడిచి వెళ్లరాదని, ప్రతి సోమవారం సిట్ ఎదుట హాజరు కావాలని షరతులు విధించింది.

**విడుదల వాయిదా:** ఏసీబీ ప్రత్యేక కోర్టులో షూరిటీలు సమర్పించి, ఇతర లాంచనాలు పూర్తి చేయడం ఆలస్యం కావడంతో ముగ్గురు నిందితులు గురువారం జైలు నుంచి విడుదల కాలేదు. శుక్రవారం విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రామచంద్ర భారతి, నందకుమార్‌పై వేర్వేరు పోలీస్ స్టేషన్లలో ఇతర వ్యవహారాలకు సంబంధించి కేసులు నమోదు అయ్యాయి. రామచంద్ర భారతి వద్ద రెండు పాస్‌పోర్టులు, ఆధార్ కార్డులు ఉన్నాయన్న ఫిర్యాదులపై పోలీసులు కేసు నమోదు చేశారు. జుడీషియల్ రిమాండ్‌లో ఉన్న రామచంద్ర భారతిపై ఏ కేసులోనూ పోలీసలు ప్రిజన్‌ట్రాన్సిట్(పీటీ) వారెంట్ కోర్టులో ఫైల్ చేయలేదు. పక్కా వ్యూహం ప్రకారం పోలీసలు విడుదల రోజే అదుపులోకి తీసుకుంటే అతనికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఇక మరో నిందితుడిగా ఉన్న నంద కుమార్ స్థలం లీజు విషయంలో నమోదైన కేసుల్లో పోలీసలు పీటీ వారెంట్ ఫైల్ చేసి కోర్టు అనుమతితో 2రోజులు కస్టడీకి తీసుకుని విచారించారు. ప్రస్తుతానికి అతనికి ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బెయిల్ వచ్చినా... బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కేసులో జైల్లో ఉండాల్సిందే. నందు తరఫు న్యాయవాది నాంపల్లి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరగనుంది. ఏ-3గా ఉన్న సింహయాజిపై ఇతర కేసులు లేకపోవడంతో అతను ఏ ఆటంకాలు లేకుండా విడుదలయ్యే అవకాశం ఉంది.

**ఎలా ముందుకెళ్దాం:** ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో తదుపరి చర్యలపై హైదరాబాద్ సీపీ ఆనంద్ నేతృత్వంలోని సిట్ సమాలోచనలు చేస్తోంది. కాగా, నందు సెల్‌ఫోన్ విశ్లేషణలో సిట్ కీలక సమాచారం రాబట్టింది. నందు వాట్సాప్ చాటింగ్‌తోపాటు అతని ఫోన్ డైరీలో ఉన్న నెంబర్లను సిట్ విశ్లేషించింది. పార్టీలతో సంబంధం లేకుండా పలువురు రాజకీయ నేతలతో పరిచయాలు ఉన్నట్లు గుర్తించింది. వ్యాపారులు, స్వామీజీలతో పాటు కొందరు పోలీసులతోనూ నందుకు పరిచయాలు ఉన్నట్లు సిట్ గుర్తించింది. ఉన్నత స్థాయి అధికారుల ఫోన్ నెంబర్లు నందు ఫోన్‌లో అధికారులు గుర్తించినట్లు సమాచారం.

**సిట్ ఏర్పాటుపై పిల్ దాఖలు:** ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సీనియర్ ఐపీఎస్ సీవీ ఆనంద్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. సిట్ ఏర్పాటుకు సంబంధించిన జీవో 63ని కొట్టేయాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బక్క జడ్సన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. సీఎం కేసీఆర్ ఈ కేసు సీబీఐకి వెళ్లకుండా తన కంట్రోల్‌లో దర్యాప్తు జరగాలనే ఉద్దేశంతో సిట్ ఏర్పాటు చేసినట్లు పిటిషనర్ పేర్కొన్నారు. సిట్ ఏర్పాటును కొట్టేసి.. కేసును సీబీఐకి అప్పగించాలని కోరారు. కేసును సీబీఐకి అప్పగించేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు.

## కేటీఆర్ భార్యది ఆంధ్రా కాదా?

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడే చదివాను.. ఇక్కడే పెళ్లి చేసుకున్నాను.. ఇక్కడే కొడుకును, బిడ్డను కన్నా. నా గతం ఇక్కడే... నా భవిష్యత్తూ ఇక్కడే. ఈ గడ్డకు సేవ చేయడం నా బాధ్యత" అని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల స్పష్టం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌తో గురువారం ఆమె భేటీ అయ్యారు. గత రెండు రోజులుగా జరిగిన పరిణామాలను వివరించడంతోపాటు టీఆర్ఎస్, పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ సర్వేల్లో వైఎస్సార్‌టీపీకి ఆదరణ పెరిగినట్లు తేలిందని, దీనిని తట్టుకోలేక తమపై వ్యూహాత్మకంగా దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నర్సంపేటలో పోలీసులే విధ్వంసం సృష్టించారని, వైఎస్సార్‌టీపీ కార్యకర్తలను ఇష్టానుసారం కొట్టారని మండిపడ్డారు. శాంతిభద్రతల సమస్య సృష్టించి తనను హైదరాబాద్ తీసుకొచ్చారని తెలిపారు. ధ్వంసమైన వాహనాలను కేసీఆర్‌కు చూపడానికి ప్రగతి భవన్‌కు తీసుకెళ్తుంటే.. మరోసారి అడ్డుకున్నారని, తాను ఉండగానే వాహనాన్ని క్రెయిన్‌తో తీసుకెళ్లారని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యం అనే ఇంగితం పోలీసులకు లేదా? అని ప్రశ్నించారు. ఎన్నికల వేళ కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని, చెప్పుకుంటూ పోతే కేసీఆర్ మోసాల చిట్టాకు అంతమే లేదన్నారు. ప్రభుత్వ అవినీతిపై ప్రజలను చైతన్యం చేస్తూ, సమస్యలపై ప్రశ్నిస్తుంటే రెచ్చగొడుతున్నానంటూ దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు.

**ప్రగతి భవన్‌లో తనిఖీలు చేయాలి**

కేసీఆర్ కుమార్తె కవిత లిక్కర్ స్కామ్‌కు పాల్పడితే, కొడుకు కేటీఆర్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల పేరిట లక్షల కోట్లు దోచుకుంటున్నారని షర్మిల విమర్శించారు. దేశంలో అవినీతికి పాల్పడి ధనవంతులైన రాజకీయ కుటుంబం కేసీఆర్‌దేనని అన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల ఇళ్లు, ప్రగతి భవన్‌లో తనిఖీలు చేస్తే లక్షల కోట్లు బయటపడుతాయన్నారు. ఉద్యమకారుడు కదా అని అధికారం అప్పగిస్తే.. మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని దుయ్యబట్టారు. దాడులు జరిగితే తమకు సంబంధం లేదంటూ బాల్క సుమన్, ఎమ్మెల్సీ కవిత బెదిరిస్తున్నారని, వీళ్లకు అసలు ప్రజాస్వామ్యమంటే తెలుసా? అని ప్రశ్నించారు. ఎండనక, వాననక తాను 3500 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నానని గుర్తు చేశారు. అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తే రెచ్చగొట్టినట్టా? కేసీఆర్ తిట్లతో పోల్చిస్తే తాను మాట్లాడేది ఎంత? అని ప్రశ్నించారు. గతంలో తనను ఉద్దేశించి మరదలు అని వ్యాఖ్యానించిన మంత్రిని మాత్రమే చెప్పుతో కొడతానన్నానని, మరెవరినీ తాను తిట్టలేదని చెప్పారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఉద్దేశించి తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. కాగా, ప్రజాప్రస్థానం పాదయాత్ర శుక్రవారం నుంచి పునః ప్రారంభమవుతుందని షర్మిల వివరించారు. టీఆర్ఎస్ నేతల హెచ్చరికలపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. టీఆర్ఎస్ దాడులు, దౌర్జన్యాలపై కేంద్ర హోంశాఖ, సుప్రీం కోర్టు, హైకోర్టు జడ్జిలకు ఫిర్యాదు చేయనున్నట్టు వివరించారు.

# డ్రగ్స్ దందాలో ఐదుగురు ఎమ్మెల్యేలు

(మొదటి పేజీ తరువాయి)

తప్పి వెలికితీస్తాం. ఈ వ్యవహారం లో ఎంతటి వారున్నా.. వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజా సంగ్రామ యాత్రలో నాలుగో రోజైన గురువారం నిర్మల్ జిల్లా కుభీర్ మండలం చాత, కుంటాల మండలంలోని లింబా, ఓల, కుంటాల గ్రామాల మీదుగా సంజయ్ యాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయన.. ఆయా గ్రామాల్లోని కూడళ్ల వద్ద జనంతో కలిసి ముచ్చటించారు. దారి పొడవునా పంట చేలకు వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విషయం చర్చకు రావడంతో బండి సంజయ్ స్పందించారు. ఒక మహిళ అయి ఉండి .. మద్యం పాలసీలో పెట్టుబడులు పెడతారా!? అని కవితపై ఫైర్ అయ్యారు. లిక్కర్ స్కాంలో కవిత ఉన్నట్లు పక్కా ఆధారాలు వెలుగు చూడడంతో.. త్వరలోనే ఆమెకు శిక్ష పడడం ఖాయమన్నారు. అలాగే ఐదుగురు ఎమ్మెల్యేలతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును రాష్ట్ర ప్రభ్వుం నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. పోలీసులతో కలిసి డ్రగ్స్ కేసును కేసీఆర్ స్వయంగా కేసును నీరుగార్చారన్నారు. ఎవరి ప్రభుత్వం ఉన్నా ఆ కేసును వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కేటీఆర్‌కు ఈ డ్రగ్స్ కేసుతో లింకు ఉందని, ఆయన్ను కూడా వదిలిపెట్టే ప్రశ్నే లేదన్నారు. లిక్కర్ దందా, పేకాట, డ్రగ్స్ లాంటి దందాల్లో ప్రమేయం ఉన్న వారిని వదిలిపెట్టేది లేదన్నారు. సీఎం కేసీఆర్ ఆనాడు పాస్‌పోర్టు బ్రోకర్‌గా ఎందరో పేద కుటుంబాల పొట్టను కొట్టాడని బండి సంజయ్ ఆరోపించారు. ఇప్పుడు కొడుకు, కూతురు లిక్కర్ దందా, డ్రగ్స్ దందాలు చేస్తున్నారని.. ఇలా కుటుంబమంతా అక్రమ దందాల్లో భాగస్వాములుగా ఉన్నారని మండిపడ్డారు. మిషన్ భగీరథ గొప్ప పథకమని చెప్పే ట్విటర్ టిల్లు కేటీఆర్.. ఇప్పుడు ఏ ఇంటికి నీళ్లు ఇస్తున్నారో ప్రజలే నిలదీయాలన్నారు. డబుల్ బెడ్‌రూం, నిరుద్యోగ భృతి, రుణమాఫీ, రైతుబంధు.. ఇలా అన్ని పథకాలన్నీ బూటకమేనన్నారు. హామీలు నెరవేర్చని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఊరూరా నిలదీయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని బద్నాం చేస్తున్న కేసీఆర్‌కు ఓలా గ్రామంలో కేంద్రం నిధులతో జరిగిన అభివృద్ధి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఈ ఒక్క గ్రామానికే కేంద్రం నుంచి రూ. 3.50 కోట్లు వచ్చాయన్నారు. కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఇప్పటికీ పరిహారం అందించలేదని.. ఈ సందర్భంగా ఓల గ్రామస్థులు బండి సంజయ్ దృష్టికి తీసుకువచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఉన్న ఉద్యోగులను తొలగిస్తూ, ప్రమోషన్‌లను రద్దు చేస్తున్న కేసీఆర్ కొత్త ఉద్యోగాలు ఇస్తానని అబద్ధపు మాటలు మాట్లాడడాన్ని యువత గమనించాలన్నారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, పేదలకు పక్కా గృహాలు రావాలంటే ఒక్కసారి రాష్ట్రంలో బీజేపీకి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశాన్ని రక్షిస్తున్న ప్రధాని మోదీని టైగర్‌గా బండి సంజయ్ అభివర్ణించారు. భారత్‌ను అవినీతిరహిత దేశంగా ప్రపంచ దేశాలకు చాటుతున్నారని కొనియాడారు.

**మూడోరోజు 10 కి.మీ. నడక**

బండి సంజయ్ చేపట్టిన ఐదో విడత ప్రజా సం గ్రామ యాత్ర మూడో రోజు గురువారం 10 కిలోమీటర్ల మేర సాగింది. నిర్మల్ జిల్లా కుంటాల మండలం లింబా గ్రామం నుంచి ప్రారంభం కాగా, అంబకంటి వరకు బండి సంజయ్ పాదయాత్ర చేశారు. గురువారం రాత్రి అంబకంటి గ్రామంలో బస చేశారు.

**కవిత జైలుకెళ్లేది అవినీతి వల్లే...: డీకే అరుణ**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన అవినీతి వల్లే జైలుకు వెళ్తారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. అయితే, ప్రజల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లేందుకు సిద్ధం అన్నట్లుగా కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి, సానుభూతి పొందడానికి కల్వకుంట్ల కుటుంబం బీజేపీపై బురదజల్లేందుకు యత్నిస్తోందని అరుణ గురువారం ఓ ప్రకటనలో ఆరోపించారు. అయితే ప్రజలు చైతన్యవంతులన్న సంగతిని ఆ కుటుంబం మరచిపోయినట్లుందని ఎద్దేవా చేశారు.

# లిక్కర్ స్కాండర్స్‌కు తప్పదు జైలు: శ్రీరాములు యాదవ్


**5 నెలల్లో 10 ఫోన్లు ఎందుకు ధ్వంసం చేశారో ఎమ్మెల్సీ కవిత చెప్పాలి.**

**ఫోన్లు, ఐఎంఈఐ ఎనాలసిస్ నంబర్లు తప్పితే కేసు పెట్టవచ్చుకదా.?**

**తెలంగాణ సమాజాన్ని మరోసారి రెచ్చగొట్టే మాటలు కుయుక్తులు**

**పారదర్శకత, అవినీతిరహిత పాలనే ప్రధాని మోడీ లక్ష్యం- అందెల**

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్న ఎమ్మెల్సీ సీఎం కేసీఆర్ కూతురు కవిత త్వరలో జైలుకు పోవటం ఖాయమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు అన్నారు. ఆమె మాటల్లోనే భయం ఆందోళన అర్థం అవుతుందన్నారు. ప్రెస్ మీట్ లో ఈడీ చేర్చిన పేర్లు లిక్కర్ స్కామ్ గురించి వివరణ ఇవ్వకుండా విచారణ జైలుకెళ్లేందుకు సిద్ధమని ముందస్తు సంకేతలు ఇచ్చి వెనుదిరిగారు కవితక్క రెండు నెంబర్లు వాడి 5 నెలల్లో 10 ఫోన్లను ఎందుకు ధ్వంసం చేశారో చెప్పలేదని శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని, దేశాన్ని దోచుకుని తింటామంటే దర్యాప్తు సంస్థలు న్యాయవ్యవస్థలు చూస్తూ ఊరుకోవని గుర్తుచేశారు ప్రధాని నరేంద్రమోడీ పాలనలో పారదర్శకత అవినీతిరహిత పాలనే ముఖ్యమన్నారు శ్రీరాములు సెంట్రల్ ఇండిపెండెంట్ దర్యాప్తు సంస్థలను ఎవరూ ప్రభావితం చేయలేరని అందెల శ్రీరాములు చెప్పారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని లిక్కర్ స్కామ్ లో ఇరుక్కున్న కవిత అర్థం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజాన్ని మళ్లీ రెచ్చగొట్టి అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు కుయుక్తులు పన్నినా ఈడీ, సీబీఐ ఎవరినీ వదలదని హెచ్చరించారు అందెల శ్రీరాములు యాదవ్. ఇప్పటికైనా తప్పు తెలుసుకొని దర్యాప్తు సంస్థలకు సహకరించాలని కోరారు.





## ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన సాయికిరణ్ యాదవ్

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఈరోజు ఉదయం సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ తలసాని సాయికిరణ్ యాదవ్ దిల్ సుఖ్ నగర్ లోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. తదనంతరం సాయిబాబా దేవాలయంలో బాబాను దర్శించుకొన్నారు సాయిబాబా ఆలయంలో లిఅన్నదాన కార్యక్రమం కొరకు 51,000 రూపాయలను విరాళము అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి గడ్డిఅన్నారం తెరాస యువ నాయకులు గండి సన్ని యాదవ్ సాయిబాబా ఆలయ ట్రస్ట్ సభ్యులు ఊర నర్సింహా గుప్త శ్రీనివాస యాదవ్ తెరాస సీనియర్ నాయకులు పవన్ గట్టు శ్రీనివాస్ రమణ రెడ్డి విజయ రంగ పోచి రెడ్డి తిరుమల్ రెడ్డి వీరన్న యాదవ్ ప్రభాకర్ రావు వెంకట్ రెడ్డి అంజయ్య పూర్ణ చందర్ రావు కోటి రాము అంజి కుమార్ రమేష్ తదితరుల పాల్గొన్నారు.



## యువత క్రీడారంగంలో ఆసక్తి కనబరచాలి
## తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్లు మున్సిపాలిటీ పరిధి ఆత్మసైర్యం, దృఢ సంకల్పం, క్రమశిక్షణతో ముందుకు సాగితే ఏ రంగంలోనైనా గెలుపు సాధించొచ్చని తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. పుల్గొని పల్లి తండాకు చెందిన బాణావత్ రాహుల్, బాణావత్ అనిల్ (ఏసీ ఎస్ఎల్) అల్ స్టార్ క్రీకెట్ లీగ్స్ డెహ్రాడూన్ అండర్ 19 రాష్ట్ర స్థాయి క్రికెట్ టీం కు ఎంపికయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆమనగల్లు లో క్రీడాకారులు మరింత రాణించేందుకు క్రికెట్ కిట్టులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్,ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,తెరాస పార్టీ మండల రైతు విభాగం అధ్యక్షులు రూపం వెంకట్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,బింగి రాములు, సుమన్ నాయక్, వడ్డెమోని శివకుమార్, బన్నే శేఖర్,వినోద్,రైసల్,ధర్మ నాయక్,కళ్యాణ్,మహేష్,గణేష్, వరికుప్పల చింటూ,తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం కార్యాలయనికు ఎమ్మెల్యే నిధులు 5.00.000 రూపాయలు
### ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామ పంచాయతీలోని యాదవ సంఘం బిల్డింగ్ కి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నిధుల నుండి 500000 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది దీనికి సహకరించిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మరియు చుక్కాపూర్ ఎంపిటిసి నాలాపురం వందన ధన్యవాదములు ఈరోజు యాదవ్ సంగం బిల్డింగ్ స్లాబ్ పనులను ప్రారంభించిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ మావిలపల్లి వెంకటరెడ్డి చుక్కాపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్లారెడ్డి యాదవులు మాజీ ఎంపిటిసి పర్వతాలు శ్రీశైలం జెసిబి శ్రీశైలం మల్లేష్ యాదయ్య చెన్నయ్య వార్డ్ మెంబర్ శీను భీష్మచారి వీరయ్య దరువుల కృష్ణ పాల్గొన్నారు

# గిరిజన ఆణిముత్యం పంతు నాయక్ వర్ధంతి వేడుకలు

### తెలంగాణ యువజన ఐక్యవేదిక సంఘాల అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలంలో మైసిగండి ముద్దుబిడ్డ గిరిజన నాయకుడు ఆమనగల్ మాజీ ఎంపీపీ ఆర్ పంతు నాయక్ వర్ధంతి సందర్భంగా ఐక్యవేదిక సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేంద్ర ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఆయన గిరిజన జాతి కోసం చేసిన సేవలను కొనియాడారు. పంతు నాయక్ గిరిజన జాతి ఆణిముత్యం అని ఆయన బ్రతికి ఉంటే కల్వకుర్తిలో గిరిజన జాతి అభివృద్ధిలో మరో ముందడుగు వేసేదని తెలిపారు. ఏది ఏమైనా ఈరోజు పంతు నాయక్ తమ మధ్యన లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ సర్పంచులు తులసి రామ్ నాయక్ హరిచంద్ వార్డు సభ్యులు బిక్షపతి రామచంద్రయ్య డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు మధు కృష్ణ శ్రీను ఇర్షాద్ సూర్య దాస్ జైపాల్ అస్గర్ రాజేష్ మల్లయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు





## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన ఎరుకలి రాములు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.3000 ఆర్థిక సహాయం అందించారు. రాములు కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆనంద్ కుమార్ వెంట కౌన్సిలర్లు చిన్న,మాజీ కౌన్సిలర్ శ్రీను, ఎరుకలు సంఘం అధ్యక్షులు యాదగిరి, మాజీ అధ్యక్షులు అచ్చయ్య తదితరులు ఉన్నారు

# చింతల్ స్మశాన వాటికని మహాప్రస్థానంగా తీర్చిదిద్దుతాం

### కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ



చింతల్, వార్త మిర్రర్ డిసెంబర్ 01 : 128 చింతల్ డివిజన్లో గల చింతల్ భగత్ సింగ్ నగర్ పక్కనే ఉన్న స్మశాన వాటికను జిహెచ్ఎంసి నిధులు రూ 1 కోటి 6 లక్షలతో చేపట్టే పనులను పరిశీలించిన కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సూచనలతో మునుపు ఎప్పుడూ లేని విధంగా స్మశాన వాటిక లకు అధిక మొత్తంలో నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దడానికి మంత్రిగారు అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు చింతల్ స్మశానం వాటికకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు మంత్రి కి చింతల్ డివిజన్ ప్రజల తరపు నుండి ధన్యవాదాలు తెలిపారు అలాగే చుట్టుపక్క ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని పనులు చేయాలని సదరు కాంట్రాక్టర్ సంపత్ కి సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈ సంపత్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిఇ రఘుపతి రెడ్డి,ఎన్ఎసి ఏఈ నాగరాజు,భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లా బకాష్ , చింతల్ బి ఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సాంబయ్య, భీమయ్య, భగత్ సింగ్ నగర్ బి ఆర్ఎస్ అధ్యక్షులు సామ్రాట్, చింతల్ డివిజన్ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బాల్ రెడ్డి, చింతల్ డివిజన్ స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు సాయికిరణ్ గౌడ్ చింతల్ కాలనీ బిఆర్ఎస్ కార్యదర్శి పూర్ణచంద్రావు, మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగన్న,మురళి, వెంకటేష్ గౌడ్ బీచుపల్లి రాజు, సతీష్,సంతోష్, శివశంకర్, నందకిషోర్, మల్లప్ప,రోహిత్, యాదగిరి,రామకృష్ణ, మల్లయ్య, అర్జున్,విక్కీ,లక్ష్మీ నరసయ్య,సాయి ,కేశవ్,నిఖిల్, బుచ్చి, మహిళలు నాయకులు జ్యోతి, లావణ్య, దివ్య, హేమలత, అంజలి, సుప్రియ తదితరులు పాల్గొన్నారు..



## ప్రమాదవశాత్తు బ్యాటరీతో నడిచే బండి దగ్ధం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 1 : కోరుట్ల మండలం లోని కల్లూరు గ్రామంలో సిరికొండ గంగయ్య అనేవ్యక్తి ఇటీవలే కరెంట్ చార్జర్ తో నడిచే ఎలక్ట్రికల్ ద్విచక్రవాహనాన్ని కొనుగోలు చేశాడు 75 వేల విలువగల వాహనం ఒక సంవత్సరం ఆరు నెలలు కావస్తుందని ఎప్పటిలాగే నిన్న రాత్రి కూడాదని ఆ యొక్క వాహనానికి చార్జర్ పెట్టి ఇంట్లో నిద్రస్తుండగా వరండాలో ఉన్న బండి సుమారు రెండు గంటల రాత్రి సమయంలో ఒక్కసారిగాఅ పేలి మంటలు వ్యాపించాయని శబ్దం విన్న బాధితుడు బయటికి వచ్చి అరుపులు కేకలతో చుట్టుప్రక్కల వారు వచ్చి ఆర్పియడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామ సర్పంచ్ వన తడుపుల అంజయ్య తెలియజేశారు దాదాపు రెండు సంవత్సరాల వారంటీ ఉన్న ఈ యొక్క కంపెనీవారు వారికి తగిన నష్టపరిహారంతో పాటు నూతన వాహనాన్ని కూడా ఇవ్వాలని సర్పంచ్ డిమాండ్ చేశారు ఇంట్లో ఉన్న ఎలక్ట్రికల్ బోర్డు మోటర్ వైరింగ్ మీటర్ వారండా మొత్తం మంటలు వ్యాపించడం తెలియజేశారు



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టియుడబ్ల్యూజే (హెచ్-143) ముందుంది
### సూర్యాపేటజిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్య యాదవ్

సూర్యాపేట డిసెంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా తుంగతుర్తి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో టియుడబ్ల్యూజే (హెచ్-143) ముందుంటుందని సంఘ జిల్లా అధ్యక్షులు వజ్జే వీరయ్య యాదవ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆయన సభ్యత్వాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ రాష్ట్ర%శీ%లో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు.అందుకు సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ప్రతి జర్నలిస్టుపై ఉందని చెప్పారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అక్రిడేషన్ కమిటీ సభ్యులు పెద్దింటి శ్యాంసుందర్ రెడ్డి,సంఘ నాయకులు చల్లా చంద్రశేఖర్, షబ్బీర్,ఊటుకూరి రవీందర్,ఓరుగంటి శ్రీనివాస్,నజీర్,సూర్య ప్రకాష్,బాబా, సత్యనారాయణ,సుభాష్, మాజిద్,యల్లయ్య,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## నిమ్మల సైదులుకి నివాళులు అర్పించిన టి.ఆర్.ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి

సూర్యాపేట డిసెంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణం మాధవరానిగూడెం 28 వ వార్డు టి.ఆర్.ఎస్ పట్టణ బి.సి కమిటి ఉపాధ్యక్షులు నిమ్మల వెంకటేశ్వర్లు తండ్రి గారైన నిమ్మల సైదులు అకాలమరణం పట్లా చింతిస్తూ టి.ఆర్.ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి సీనియర్ నాయకులు గొట్టె రామయ్య , 28 వ వార్డు కౌన్సిలర్ అమరబోయిన గంగ రాజు , 9 వ వార్డు ఇంచార్జ్ ఇట్టి మల్ల మధు వారి పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి, నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖా అధ్యక్షులు అవుల గురవయ్య నందిగామ శంభయ్య, నందిగామ ముక్కంటి, విజయ్, అంజయ్య, మేకల సైదయ్య వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు.



## ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం పై యువతకు అవగాహన

సూర్యాపేట డిసెంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి : చేపల పెంపకం చేపట్టాలను కొనే యువత మరియు రైతులు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూర్యాపేట జిల్లా మత్స్య అధికారి టి. రూపేందర్ సింగ్ తెలియజేశారు. గరిడేపల్లి మండల పరిధిలో గురు వారం కేవీకే గడ్డిపల్లి లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతకు జాతీయ మత్స్య అభివృద్ధి మండలి , ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్టమ్ వారి ఆర్థిక సహకారం తో నిర్వహిస్తున్న 15 రోజుల శిక్షణలో యువత కు మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ స్కీం ల పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం చేపల పెంపకం పై యువత అసక్తి చూపిస్తున్నారని చేపల ఉత్పత్తి ఉత్పాదకత నాణ్యత విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించడానికి సబ్సిడీల తో కూడిన ఆర్థిక సహకారం ను పొంద వచ్చునని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో 10 స్కీమ్ ల క్రింద సబ్సిడీల తో 40% జనరల్ కేటగిరీ మరియు 60% సబ్సిడీపై మహిళలు/ షెడ్యూల్డ్ కులాలు స్కీములు ఇవ్వబడుతున్నాయి అని తెలిపారు. చేపల ఉత్పత్తి పాండ్స్, మంచి నీటి ఆక్వా కల్చర్, మిని ఫిష్ ఫీడ్ మిల్ , ఇన్సులేటెడ్ వాహనాలు,3 చక్రాల ఆటో రిక్షా మొదలగునవి సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ బి. లవకుమార్ మాట్లాడుతూ శిక్షణ పొందే యువతకు చేపల పెంపకం పై పూర్తి స్థాయిలో అవగాహన కలిపించి ప్రభుత్వ పథకాల గురుంచి కూడా తెలియ జేస్తున్నమని తెలిపారు. ఈ కార్యమములో. శాస్త్రవేత్త, డి. ఆదర్శ్ లతో పాటు శిక్షణ పొందుతున్న యువత సురేష్, బ్రహ్మానందం, రాజేష్, వెంకటయ్య, భద్రాచలం, సైదులు, నాగరాజు, మహేష్, కావేరి, మమత, మార్తమ్మ, సైదమ్మా,దుర్గా భవాని, గోపమ్మా, నోయా రాణి, నిర్మల,సుమ, ఉష ల తో పాటు 30 మంది పాల్గొన్నారు

## 19 20 వార్డు సమస్యలపై ఫిర్యాదు: పిల్లుట్ల లింగయ్య




సూర్యాపేట డిసెంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణంలోని 20 వార్డు చివర మరియు 19 వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని మరియు మున్సిపాలిటీ సిబ్బంది చెత్తను సేకరించకుండా, అసలు చెత్త బండ్ల ఊసే లేకుండా పోయిందని గత నాలుగేళ్లలో ఏనాడు బ్లీచింగ్ పౌడర్ కూడా వేసినా పరిస్థితి లేదని పందుల బేడలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మున్సిపాలిటీ గాని వారి సిబ్బంది గాని కౌన్సిలర్లు గాని పట్టించుకునే నాధుడే లేదని సామాజిక తెలంగాణ బీసీ ఐక్యవేదిక నియోజకవర్గ నాయకుడు పిల్లుట్ల లింగయ్య గురువారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.



## చక్రపాణి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు సుద గాని హరి శంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి పోతంశెట్టి చక్రపాణి మాజీ ఉమ్మడి నల్లగొండ రంగారెడ్డి జిల్లాల మదర్ డైరీ చైర్మన్ మాజీ భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇటీవల పరమపదించారు ఆయన కుమారులు పోతంశెట్టి రాజేంద్రప్రసాద్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు గార్లను పరామర్శించి వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్



## పుట్టినరోజు నాడు బిల్వ మొక్క నాటిన భువన్ వాసుదేవ్

యాదాద్రి వార్త మిర్రర్ : హయత్ నగర్ నివాసి భారతీయ చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ కుమారుడు భువన్ వాసుదేవ్ తన పుట్టినరోజు సందర్భంగా ఎంపీ జోగిని పెల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా బిల్వ మొక్కలు నాటారు. శివానంద సాగర్ అరుణ్ సాగర్ యువన్ వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు



## నూతన పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసి న మంత్రి సవిత ఇంద్రారెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్లో ప్రశాంత్ నగర్ ఫేస్ టు లొ 3 కోట్ల రూపాయల వ్యయంతో నూతన పాఠశాల భవనానికి పనులకు గురువారం తెలంగాణ విద్యాశాఖ మంత్రి సవిత ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ అందరికీ విద్యలో భాగంగా ఈ పాఠశాల భవన నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి ఫ్లోర్ లీడర్ లు భూపాల్ రెడ్డి సిద్ధల లావణ్య మీర్పేట్ టిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్కెల కామేష్ రెడ్డి కార్పొరేటర్లు కో అప్షన్ సభ్యులు టి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా అసలు బాటు కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : రాజపేట మండలం పొట్టి మర్రి చౌరస్తాలో రఘునాధపురం నూతన మండలంగా ఏర్పాట్లు కాంక్షిస్తూ మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గాడి పల్లి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిజెపి నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ . ఈ సందర్భంగా హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ రఘునాథపురం కి మండలం కావలసిన అన్ని అర్హతలూ ఉన్నాయి. మండల సాధన కోసం దాదాపు 11 గ్రామాల సర్పంచ్ లు ఏకగ్రీవం గా తీర్మానం చేశారు. పరిపాలన వికేంద్రీకరణ లో భాగంగా వెసులుబాటు కోసం ప్రభుత్వం చొరవ తీసుకోని రఘు నాథపురం పరిసరాల గ్రామాలన్ని కలుపుకోని కొత్త మండలంగా ప్రకటించాలని కోరారు. మండల ఏర్పాటు కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి కి, గవర్నర్ కి, సంబంధించిన మంత్రుల వరకు పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే స్థానిక యమ్.పి చొరవ తీసుకోని మండల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు . ఇచ్చిన మాట ప్రకారం మండల సాధన కోసం యాభై వేల(50,000) రూపాయలు మండల సాధన జె.ఏ.సి కమిటీ సభ్యులకు అందజేసిన బి.జె.పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్. బి.జె.పి రాష్ట్ర



నాయకులు పడాల శ్రీనివాస్ యమ్.పి.టి.సి బోడిగె రేణుక పెంటయ్య గౌడ్ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్ , చిన్న గౌరయపల్లి ఉప సర్పంచ్ గంజి పాండు ,మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు రాజకీయ విశ్లేషకులు శ్రీ వి.సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మద్ది లింగయ్య సంతాప సభకు హాజరై నివాళులర్పించిన చెరుకుపల్లి సీతారాములు

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ లోరైస్ మిల్లు డ్రైవర్ల హక్కుల కోసం అహర్నిశలు పనిచేసిన లింగయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు ఎర్ర జెండాకు ఓట్లు సీట్లు ముఖ్యం కాదని పేదల సమస్యల పరిష్కారం కోసం ఎక్కడ పని చేస్తే అక్కడ కూలి పెంచే పోరాటంలో కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతారని సీతారాముల అన్నారు ఈనాటి రాజకీయాలు అవినీతిమయమయ్యాయని డబ్బులు మందు పోస్తే పార్టీలు మారే నాయకులు కార్యకర్తలు ఉన్నారని లింగయ్య లాంటి కార్యకర్తలు ఎర్రజెండా పార్టీలో ఎంతోమంది ఉన్నారని అన్నారు కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు చేయడమే లింగయ్య లాంటి వాళ్లకు నిజమైన నివాళి అని సీతారాములు అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మేక అశోక రెడ్డి, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, జిట్ట సరోజ, జెల్లల పెంటయ్య, పామనుగుల్ల అచ్చాలు, నారబోయ్న శ్రీనివాసులు,అరూరి శ్రీను, రాచకొండ శ్యామ్ సుందర్, ఐతరాజు నర్సింహ, లడే రాములు, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రుద్రారపు పెద్దులు, మేడి సుగుణమ్మ. బొడ్డుపల్లి వెంకటేష్, రైస్ మిల్లు యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు ఏల్ల మారయ్య, కడకంచి నర్సింహ, గోధుమ గడ్డ మల్లారెడ్డి, కందుల అనిత తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కా,మద్ది లింగయ్య



స్మారక స్థూపం ను నాయకులు చెరుపల్లి సీతారాములు, తుమ్మల వీరారెడ్డి లు ఆవిష్కరించి,లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు.

## ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : శంకర్ పల్లీ మండల కేంద్రంలోనీ మొకిల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలను రంగా రెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి సందర్శించి పాఠశాలలోని విద్యార్థులకు నూతన స్కూల్ యూనిఫాం ను అందచేశారు. క్లాస్ రూం లో విద్యార్థులతో పాఠాలను చదివించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థ చాలా మెరుగు పడింది. అని పేద విద్యార్థులకు ఉచితంగా ఇంగ్లీష్ మీడియం లో పాఠాలు బోధిస్తున్నారు అని అన్నారు. విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో బాగా చదువుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ పద్మజను బాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.పల్లె ప్రకృతి వనం క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకన్న సర్పంచ్ మోహన్ రెడ్డి గోపురం సర్పంచ్ శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరుల పాల్గొన్నారు.





## స్వచ్ఛ అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్

గడ్డి అన్నారం, వార్త మిర్రర్, డిసెంబర్ 1 : స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్ధం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా నేడు డివిజన్ పరిధిలోని సాయి శ్రీనివాస బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ జిహెచ్ఎంసి రాంకీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ గడ్డిఅన్నారం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.తడి పొడి చెత్తను బాధ్యతగా వేరు చేయాలని సూచించారు.



## యాదగిరిగుట్ట పట్టణంలో టీఆర్ఎస్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

### ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఆయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట పట్టణంలో ఆరో వార్డుకు చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు టి పిసిసి సభ్యులు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బీర్ల అయిలన్న చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరాము అని తెలిపరు పార్టీ కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి శివరాత్రి సురేష్ శంకర చారి కనుపాక జీవ ప్రశాంత్ పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్ మల్లేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల ఫోటోగ్రాఫర్ శెవ్వ మల్లేష్ నిన్న 29 నవంబర్ 2022 రోజు సాయంకాలం రోడ్డు ప్రమాదంలో మరణించాడు అతని అంతక్రియల కోసం వారి కుటుంబ సభ్యులకు ఆమంగల్ మండల ఫోటోగ్రాఫర్స్ 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు కాడిగే సత్యం ఉపాధ్యక్షుడు దుడ్డు శ్రీశైలం ప్రధాన కార్యదర్శి జావేద్ మరియు యం గిరి హలీం కాలెశివ నరసింహ కిషన్ ప్రశాంత్ రెడ్డి రాజు తిరుపతయ్య అశోక్ కే గణేష్ మొదలైన వారు పాల్గొన్నారు





## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జిల్లెళ్ల గ్రామానికి చెందిన బోయ నరసింహ చనిపోవడంతో కుటుంబానికి పరామర్శించి, అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు.కార్యక్రమంలో గ్రామస్తులు ఎముక రవి,మహేష్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,గణేష్, హసన్,షఫీ,శేఖర్ పాల్గొన్నారు

### 10 లీటర్ల నిషేధిత గుడుంబా పట్టుకున్న

## చిట్యాల ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్‌గౌడ్

చిట్యాల : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని జడల్ పేట గ్రామ శివారులో గురువారం చిట్యా పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా..భీష్మ నగర్ గ్రామానికి చెందిన ముదురుకోళ్ల వెంకటమ్మ అను ఆమె అనుమానాస్పదంగా కనిపించగా..ఆమెను తనిఖీ చేయడంతో ప్లాస్టిక్ కవర్లో ఆమె దగ్గర ఉన్న పది లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను పట్టుకొని, గుడుంబాను స్వాధీనం చేసుకొని..ఆమెపై కేసు నమోదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్ సిద్ధార్థ, లాల్ సింగ్, ఉమెన్ కానిస్టేబుల్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# కర్తాల్ మండలంలో పంతునాయక్ వర్ధంతి వేడుకలు

### జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్.. పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో ఘనంగా మాజీ ఎంపీపీ పంతు నాయక్ వర్ధంతి వేడుకలు జరిపారు ఎంపీపీ పంపిన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జడ్పిటిసి దశరథ్ నాయక్ గంప వెంకటేష్ గుప్తా వారు మాట్లాడుతూ స్వర్గీయులు గిరిజన జాతి ముద్దు బిడ్డ అప్పట్లో పేద ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు యుకులకు ఆదర్శ నాయకుడు జనంలో నుండి పుట్టిన జన నాయకుడు మాజీ ఎంపీపీ పంతు నాయక్ 15వ వర్ధంతి సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రం మెయిన్ రోడ్ మీద యువజన సంఘల ఐక్యా వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోటో కి పూల మాల వేసి నివాళులు అర్పించిన పెద్దన్న బాటలో నడుస్తున్న చిన్న అన్న గిరిజన జాతి ముద్దు బిడ్డ పేద ప్రజల ఆలోచనల నుండి పుట్టుకొచ్చిన జన నాయకుడు జర్పుల దశరథ్ నాయక్ జడ్పిటిసి కడ్తాల్ మండలం ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ ఇర్శత్ బిక్షపతి లయాక్ అలీ తులసి రామ్ నాయక్ ముత్తి కృష్ణ శ్రీను రాజ వేణు వివిధ పార్టీల మండల ప్రజా ప్రతినిధులు యువకులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు

## బెల్లం పానకంను దగ్ధం చేస్తున్న ఎస్సై జాడీ శ్రీధర్



మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : గుడుంబా తయారుకి వినియోగించే 100 లీటర్ల బెల్లం పానకంను మొగుళ్ళపల్లి ఎస్సై జాడీ శ్రీధర్ నేతృత్వంలో పోలీసులు మండలంలోని ముల కలపల్లి గ్రామ శివారులో గల చిన్న వాగులో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకంను వినియో గించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ.. వారి ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేస్తున్న గుడుంబా తయారీదారులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.



## కస్తూర్బా విద్యార్థులకు నిఘంటువు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాలలో నిఘంటువు పుస్తకాలు పంపిని చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జెడ్పిటిసి ధశరత్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్. పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అనంతరం సీఎం సహాయ నిధి చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బాస్కర్ రావు, అమంగల్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా నిరంజన్ గౌడ్, కౌన్సిలర్ జైరాం నాయక్, ఏఎంసి డైరెక్టర్ లయఖలీల్, చింతలపల్లి ఉపసర్పంచ్ ఆయిల్ మహేష్ గౌడ్, శ్రవణ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థినిలు, స్కూల్ ప్రత్యేక అధికారి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం

### వేములపల్లి గ్రామ సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి



మొగుళ్లపల్లి : వార్త మిర్రర్ : ఎయిడ్స్ రైత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి గ్రామ సర్పంచ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎయిడ్స్ డేను పురస్కరించుకొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు గురువారం మండల వైద్యాధికారి డాక్టర్ బొచ్చు జయపాల్ ఆదేశానుసారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ..ఎయిడ్స్ పట్ల వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించి..ఆ వ్యాధి భారీన పడకుండా ప్రజలను రక్షించాల్సిన బాధ్యత వైద్య బృందంపై ఉందని ఆమె సూచించారు.

## చిట్యాల మండలంలో వాహనాల తనిఖీని ముమ్మరం చేసిన ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్

### అధికార పార్టీ నాయకులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు



చిట్యాల : వార్త మిర్రర్ : నేటి నుండి ఈనెల 8 వరకు పి ఎల్ జి ఏ ( మావోయిస్టు పార్టీ ) జరుపబోయే వారోత్సవాల్లో భాగంగా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై కృష్ణ ప్రసాద్ గౌడ్ నేతృత్వంలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేసి టార్గెట్ పర్సన్స్ ని నోటీసులు అందజేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిందిగా సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని కోరారు. మండల పరిధిలో గల కాంట్రాక్ట్ వర్క్స్ జరుగుతున్న ప్రదేశంలో ఉన్న పెద్ద మిషన్స్ ను పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. అలాగే మండల పరిధిలో నడిచే నైట్ ఆల్ బస్సులను రాత్రి పీఎస్ లోనే నిలిపివేసి డ్రైవర్లు, కండక్టర్లు బస చేయవలసిందిగా సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



## బిసి కుల గణను చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తేవాలని వినోద్ కుమార్ కోరిన వరికెల కిషన్

పరకాల : వార్త మిర్రర్ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు గురువారం రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వరికెల కిషన్ రావు కలిసారు. ఈ సందర్భంగా వరకెల కిషన్ రావు మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా బీసీ కుల గణన జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి, బీసీ కుల గణనకు సహాకరించవలసిందిగా కోరగా వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు.

## పూనం కౌర్ ఆరోగ్యం నిలకడగానే ఉంది



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : గత సంవ త్సర కాలంగా జీరో జీఎస్టీ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్న పూనమ్ కౌర్ నవంబర్ 10వ తేదీన మాతో కలిసి సూరత్ గాంధీ పార్కులో చేనేతపై జీఎస్టి పన్ను ఎత్తివేయాలని నిరసన కార్యక్రమంలో పాల్గొన్నది. 11వ తేదీన సబర్మతి ఆశ్రమంలో మౌన దీక్ష చేసిన తర్వాత అదే రోజు సాయంత్రం 12వ తేదీ ఢిల్లీలో జరిగే బ్రహ్మకుమారి కార్యక్రమంలో పా ల్గొనేందుకు ఢిల్లీ బయలుదేరి వెళ్ళింది. అక్కడ ఆమె కు వెన్ను నొప్పి రావడంతో కేరళ వెళ్లడం జరిగింది. అక్కడ ట్రీట్మెంట్ తీసుకునే క్రమంలో ఆమెకు 18వ తేదీన ఫైబ్రో మయాల్జియా నిర్ధారణ అయ్యింది. కేరళలో ట్రీట్మెంట్ అనంతరం ఆమె ప్రస్తుతం మహా రాష్ట్రలో విశ్రాంతి తీసుకుంటుంది. ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉంది. ఆమె పూర్తి ఆత్మిశ్వాసంతో వున్నారు. జాతీయ చేనేత దినోత్సవ రూపకర్త. అధ్యక్షుడు, అఖిల భారత పద్మశాలి సంఘం యర్రమాద వెంకన్న నేత పత్రిక ప్రకటన లొ తెలిపారు




## తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కార్యవర్గ సమావేశంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు శేఖర్ సాగర్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు సుర మోని సత్యనారాయణ సాగర్ పాల్గొన్నారు

## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్‌లు



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఈ రోజు ఉదయము ఎల్బీనగర్ తెరాస పార్టీ ఇంచార్జి శ్రీ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మరియు వారి సతీమణి బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ కుటుంభ సమే తంగా కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వరస్వాముల వారిని దర్శించు కోవడం జరిగింది. ఆ వేంకటేశ్వర స్వామి ఆశీర్వాదం ఎల్లవేలల ఎల్బీనగర్ నియోజక వర్గం ప్రజలందరికీ ఉండాలని స్వామి వారిని కోరుకుంటున్నాము. అని అన్నారు



## కెటిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : ఈరోజు ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ ఎం.ఎల్.సి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తొ కలిసి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

## స్వచ్ఛ అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్



గడ్డి అన్నారం, వార్త మిర్రర్, డిసెంబర్ 1 : స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నేడు డివిజన్ పరిధిలోని సాయి శ్రీనివాస బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ జిహెచ్ఎంసి రాంకీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ గడ్డిఅన్నారం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. తడి పొడి చెత్తను బాధ్యతగా వేరు చేయాలని సూచించారు.



## బియన్ రెడ్డి నగర్ లో ఎల్లుండి జాబ్ మేళా

బి.యన్ రెడ్డి నగర్, వార్తా మిర్రర్, డిసెంబర్ 1 : సరుర్ నగర్, బి.యన్.రెడ్డి నగర్ సాహితి డిగ్రీ కళాశాలలో డిసెంబర్ 3 తేదీన ఓ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఉపాధి అధికారి జయశ్రీ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులకు నిర్వాహకులు ఇంటర్వ్యూ నిర్వహిస్తారన్నారు. పది, ఇంటర్, డిగ్రీ చదివిన వారు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.

## 13 ఫీట్ల మొక్కజొన్న చెట్టు



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండల పరిధి లో గల ఊకొండి లో సామల చంద్రశేఖర్ తన సొంత నివాసంలో ఉన్నటువంటి మొక్కజొన్న చెట్టు ఎవరి ఊహలకు అందనట్టు 13 ఫీట్లుగా పెరగడం వల్ల చాలా సంతోషంగా ఉంది. అని గ్రామస్తులు ఇంట్లో వాళ్ళు సంతోషం వ్యక్తం చేస్తున్నారు



## ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం

### ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కె ఎల్ ఐ మరియు డి ఎల్ ఐ కాలువల పై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సాగు నీరు అందిచాలని అధికారులకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెప్పటం జరిగినది ఈ కార్యక్రమంలో సి ఈ హమీద్ ఖాన్ సి ఈ సత్యనారాయణ రెడ్డి ఈ ఈ శ్రీకాంత్ డి ఈ లు, ఏ ఈ లు మధుఖన్ సంస్థ జిఎం కిషోర్ తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ అమరవీరుల కుటుంబాలను అదుకున్న నాయకుడు కేసీఆర్

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మలిదశ తెలంగాణ అమరవీరుడు పోలీస్ కానిసే ్టబుల్ కృష్ణయ్య ముదిరాజ్ 13 వర్ధంతి సందర్భంగా నేడు ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెరాస పార్టీ రాష్ట్ర నాయకుడు ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ వీరమళ్ళ రామ్ నర్సింహ గౌడ్ ఈ సందర్భంగా రామ్ నర్సింహ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో అమరులైన కుటుంబాలకు న్యాయం చేసిన నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు ఓట్ల కొరకు కాంగ్రెస్ బీజేపీ నేతలు కావాలనే తెలంగణ ఉద్యమ కారులు అమరవీరుల కుటుంబాల పైన సవతితల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.



## మలిదశ ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ ఘనంగా 13వ వర్ధంతి

### వాయిలపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపూర్ మండల వాయిల్లపల్లి గ్రామం లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ ముద్దుబిడ్డ మలిదశ తెలంగాణ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్13వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం నర్శం పల్లి గ్రామ పంచాయితి చౌటకుంట తండాలో నేనెవత్ రవి ఆకస్మిక మరణం పొందారు ఈ మరణ వార్త శ్రీ హనుమాన్ రాథోడ్ సర్పంచ్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేశ్ జడ్పిటిసి తలకోండపల్లి తమ ట్రస్ట్ ద్వార స్వర్గీయ సాలి బాయి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తు వారి కుటుంబానికి 3500 రూపాయలు ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ రాథోడ్ సర్పంచ్. శ్రీ నేనావత్ దేస్య నాయక్ వార్డు సభ్యులు, శ్రీ దసురు నాయక్ , తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ చెక్క పెల్లి సర్వయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన లోక బాపురెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 1 : కథలాపూర్ మండల బొమ్మేన ,దూలూరు గ్రామ మాజీ ఎంపీటీసీ చెక్క పెల్లి సర్వయ్య కి గుండెపోటు రావడంతో మరణించిన విషయం తెలిసి వారి పార్థివ దేహానికి నివాళ్ళు అర్పించి,వారి కుటుంబ సభ్యులు చెక్క పెల్లి రాజ్ కుమార్ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి వారి వెంట కథలాపూర్ మండల జడ్పీటీసీ నాగం భూమయ్య, డైరెక్టర్లు గుండారపు గంగాధర్, మేడి పెల్లి రాజా రెడ్డి,మండల మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్,కొమ్ముల కిషన్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు నల్ల గంగాధర్, గడ్డం అరుణ్,బలే గంగధర్,బలే గంగారాజం, తదితరులు ఉన్నారు.



### ఎమ్మెల్యే కేపి వివేకానంద్ కార్యాలయంలో

## బూత్ లెవెల్ ఇంఛార్జి సమావేశం

కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ డిసెంబర్ 01 : చింతల్ లోని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ కార్యాలయంలో గురువారం బూత్ లెవెల్ ఇంఛార్జి విషయమై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, 126 డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, 130 డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మైనార్టీ నాయకులు రెహమాన్ లు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా నూతన ఓటరు నమోదు ప్రక్రియ, ఓటర్ సవరణపై ఇంటింటికీ తెలియజేసేలా చేపట్టే కార్యాచరణపై చర్చించడం జరిగింది అని అన్నారు ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ తొలి అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ ఘనంగా 13వ వర్ధంతి




కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ డిసెంబర్ 01 : మలిదశ తెలంగాణ తొలి అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 13వ వర్ధంతి డిసెంబర్ 1వ రోజున కుత్బుల్లాపూర్ నియోజవర్గం ముధిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎదురుగా ఉన్న తెలంగాణ అమర వీరుల స్థూపం గన్ పార్క్, మరియు కుత్బుల్లా పూర్ నియోజకవర్గ పరిధి లోని చింతల్ , దూల పల్లి, కుత్బుల్లాపూర్ చౌరాస్తా, బహదూర్ పల్లి, జగత్ గిరి గుట్ట,రంగా రెడ్డి నగర్, గాజుల రామరం, సురారం, మల్లం పెట్ లో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్రముదిరాజ్ మహాసభ సంయుక్త కార్యదర్శి గుమ్ముల స్వామి ముదిరాజ్, కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సారా శంకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు దమ్మని కుమార స్వామి,సీనియర్ నాయకులు ఎంబరి ఆంజనేయులు, కోలా రవీందర్, ,బొగ్గుల సురేష్, రాజల నరేందర్ రాజు, మన్నే రాజు, జింకల వెంకటేష్ ,మారి గణేష్, జింకల వెంకటేష్ ,గోకం వర్ధరాజ్,లింగా భిక్షపతి, సుంకరి సాయి ప్రతాప్, ఉమేష్, బక్కని పాండు, దమ్మని యశ్వంత్ సంఘ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాలతో అలర్ట్ అయినా పోలీసులు

### ఎస్సై జాడీ శ్రీధర్ నేతృత్వంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు



మొగుళ్లపల్లి : వార్త మిర్రర్ : నేటి నుండి ఈనెల 8 వరకు పి ఎల్ జి ఏ ( మావోయిస్టు పార్టీ ) జరుపబోయే వారోత్సవాల్లో భాగంగా మొగుళ్ళపల్లి పోలీసులు అలర్ట్ అయ్యారు. గురువారం మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై జాడీ శ్రీధర్ నేతృత్వంలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేశారు. మండలంలోని ప్రధాన కూడళ్లలో తనిఖీలు చేపట్టారు. అధికార పార్టీకి చెందిన టార్గెట్ పర్సన్స్ కీ నోటీసులు అందజేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లవలసిందిగా సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్సై జాడీ శ్రీధర్ మాట్లాడుతూ మావోయిస్టు వారోత్సవాలతో మండలంలో ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# పేద కుటుంబాలకు కొండంత అండ

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం లోని కుభ్య తండా గ్రామపంచాయతీ పరిధి లోని కుబ్య తండా, చిన్న తాండ, మన్య తాండ గ్రామాలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించడం జరిగింది. ఆయా తండాల గ్రామస్తుల కోరిక మేరకు కుభ్య తండాలో ఆంజనేయ స్వామి గుడికి గ్రిల్స్ ,బండల నిర్మాణానికి చిన్న తండాలో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి సహకరిస్తామని, మన్య తండాలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి 1 లక్ష రూపాయలు, యువకులకు క్రికెట్ కిట అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీబాయి మాజీ సర్పంచ్ భాష్యా, ఎస్టి సెల్ నాయకులు హరిలాల్, డీలర్ రాజు గుడి తండా సర్పంచ్ స్వప్న సురేష్, యువ నాయకులు నరేందర్, జైపాల్ రెడ్డి, వార్డు మెంబర్ భారతి, రవీందర్ ,సోంల, రమేష్, రూప్లీ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి

పరకాల : వార్త మిర్రర్ : మలిదశ తెలంగాణ తొలి అమరుడు స్వర్గీయ. "పోలీస్ కిష్టయ్య" గారి 13వ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం, బిఆర్ఎస్ పరకాల పట్టణ కమిటి అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో . పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. పోలీస్ కిష్టయ్య తెలంగాణ కోసం అసువులుబాసిన మహావీరుడని స్మరించుకొని, పోలీస్ కిష్టయ్య చేసిన ప్రాణత్యాగం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో సీఎం కెసిఆర్ మద్దతుగా నిలిచి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ ఛైర్మెన్లు, బిఆర్ఎస్ పట్టణ కమిటి నాయకులు, అనుబంధ సంఘాల బాద్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గా సిలివేరు శ్రీనివాస్ నియామకం

చౌటుప్పల్ వార్త మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా ,చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల తంగడపల్లి గ్రామానికి చెందిన సిలివేరు శ్రీనివాస్ ఆధాబ్ హైదరాబాద్ పత్రిక విలేఖరి కి అరుదైన గౌరవం దక్కింది. బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ, బీసీసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గురువారం నియామక పత్రాన్ని బీసీ కార్యాలయం హైదరాబాద్ లో అందజేశారు. ఈ సందర్భంగా సిలివేరు శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శి పదవి అందజేసినందుకుగాను, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో బీసీల కోసం నిరంతరం పోరాటం తన శ్రయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు,చట్టబద్ధంగా బీసీలకు రావాల్సిన పథకాలపై బీసీల తరుపున అలుపెరుగని పోరాటం చేయటానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్త నరసింహ చారి, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాము కుర్మ, ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ గౌడ్ ,బీసీ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగయ్య ,విద్యార్థి సంఘం అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ ,యువజన సంఘం అధికార ప్రతినిధి ఆంజనేయులు యాదవ్, చెరుకు శివగౌడ్,సురకంటి బాలరెడ్డి,రాచకొండ శ్రీనివాస్ చారి,గోలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ ను కలిసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి




హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : హైదరాబాద్ ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి నిన్న మధ్యాహ్నం మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు ని కలిసి కల్వకుర్తి నియోజకవర్గంలో అత్యంత ప్రాతిపదికన 3 బిటి రోడ్లు (వెల్దండ-తిమ్మినోనివల్లి, బైరాపూర్-అజిల్లాపూర్ మరియు తలకొండపల్లి- వీరన్నపల్లి ) కావాలని వినతి పత్రం అందించారు. కేటీఆర్ వెంటనే స్పందించి సంబంధిత శాఖ ఎర్రబెల్లి దయాకర్ రావు తో మాట్లాడి పనులు మంజూరు చేయమని చెప్పారు. నిన్న సాయంత్రం ఎమ్మెల్సీ మంత్రి దయాకర్ రావు ని కలిసి ఈ మూడు బిటి రోడ్లతో పాటు ఇటీవల బిటీ రోడ్ల పునరుద్ధరణను కూడా త్వరగా చేయించాలని కోరారు



## కేటీఆర్‌కి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

చౌటుప్పల్ వార్త మిర్రర్: గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షకు విచ్చేస్తున్న రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కి చౌటుప్పల్ లో చేనేత శాలువతో ఘన స్వాగతం పలికిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిల్లలమర్రి శ్రీనివాస్, టిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం కార్యదర్శి ముటుకులోజు రాఘవ, తదితరులు పాల్గొన్నారు...



## శ్రీశైలం మల్లన్న దర్శించుకున్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ డిసెంబర్ 01 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం శ్రీశైలం మల్లన్న దర్శించుకున్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ( గురుస్వామి ) మల్లన్న ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు ఎల్లేష్ భార్గవ్ సంపత్ వాసు శ్రీపతి రెడ్డి రాము విజయ్ రమేష్ గౌడ్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## మెట్ పెల్లి ఎల్.ఐ.సీ శాఖ అధ్వర్యంలో ఏజెంట్ల లక్ష్య సాధన సదస్సు

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 1 : మెట్ పెల్లి డిసెంబర్ 01: మెట్ పెల్లి పట్టణం లోని వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో మెట్ పెల్లి ఎల్.ఐ.సీ బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ సూచనల మేరకు, డెవలప్మెంట్స్ ఆఫీసర్ ల అధ్వర్యంలో ఏజెంట్ ల లక్ష్య సాధన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంనకు (హైదరాబాద్) లైఫ్ కోచ్ మరియు డెవలప్మెంట్ ఆఫీసర్ డీ. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో లైఫ్ కోచ్ వెంకటేశ్వర్లు ఏజెంట్ లు జీవిత భీమా సంస్థ కు మరియు ప్రజలకూ మధ్య వారదు లని కొనియాడారు. అలాగే ప్రతీ ఏజెంట్ ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన పాలసీలు ఇవ్వాలని కోరారు. అలాగే ప్రతీ ఏజెంట్ వారి వృత్తిలో తీసుకో వలసిన బాధ్యత మెళకువలను తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో మెట్ పెల్లి బ్రాంచ్ మేనేజర్ సీ. హెచ్ శ్రీధర్,ఏబీఎం ఎం.బాల నర్సయ్య ,కోరుట్ల ఎస్.ఓ మేనేజర్ నరసింహ చారి,డెవలప్మెంట్ ఆఫీసర్ లు ఆర్మనపెల్లి శ్రీకాంత్, ఎల్.రాజేందర్ రెడ్డి,కే.సురేందర్ రెడ్డి, ఏ.అజయ్ కుమార్, టీ.రజనీ కాంత్, టీ.విశాల్,ఎం.అనీల్,ఎల్. రవీందర్ మరియు ఏజెంట్ లు పాల్గొన్నారు.



## గొర్రెల పెంపకదారుల సహకార సంఘ నూతన కార్యవర్గం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకారం సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఇందులో భాగంగా బుర్ర మల్లేష్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మల్లె బోయిన ఇస్తారి, కార్యదర్శి జటంగి సింహాద్రి, డైరెక్టర్లుగా మల్లె పోయిన మాలతి, వేనపూసల రమ, సాధ్యం పోపాల్ రాజు, చెన్నయ్య, లను స్థానిక గ్రామపంచాయతీ నందు ఎన్నికల అధికారి కే సురేష్ సమక్షంలో యాదవ సంఘం పెద్దలు సంఘం సభ్యులు అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మట్టు అరుణ ఐలేష్, మాజీ సర్పంచ్ కంచనపల్లి కొమరయ్య, చాపల సతీష్ ,జెట్టంగి ముత్తయ్య, మల్లెబోయిన యాదయ్య సంఘం మాజీ అధ్యక్షులు రేముడాల లింగస్వామి, సాధ్యం కనక రాములు, వెన్నపూసల మల్లేష్, బెల్లి నరసింహా, జటంగి మల్లేష్, ముత్తయ్య,ఐలయ్య,రామలింగయ్య, బుర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు



## బాచుపల్లిలో గ్రీన్ ట్రెండ్స్ షాప్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయకుడు కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

బాచుపల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 01 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి ఆర్టీసీ కాలనీలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన గ్రీన్ ట్రెండ్స్ సెలూన్ షాప్ ను కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ నేత శంభీపూర్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి, కొలన్ వీరేందర్ రెడ్డి, బౌరంపేట్ పీఏసీఎస్ డైరెక్టర్ జీతయ్య, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, తిరుమలేష్, మాధవరెడ్డి, నిర్వాహకులు, ప్రజలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన: మున్సిపల్ చైర్ పర్సన్

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణం వికాస్ నగర్ బీసీ కాలనీ డ్రైనేజీలను, సిసి రోడ్లను, మున్సిపాలిటీ నూతన నిర్మాణ భవనన్ని మున్సిపాలిటీ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, మున్సిపాలిటీ కమిషనర్ శేషు పరిశీలించారు. పనులు త్వర త్వరగా పూర్తి చేయాలని సదర్ కాంట్రాక్టర్లకు చైర్ పర్సన్ సూచించారు. అనంతరం బాల బాలికల ఉర్దూ పాఠశాలను సందర్శించి స్కూల్ టీచర్లతో పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్,వార్డ్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సూరారం కట్ట మైసమ్మ తల్లి దర్శనం చేసుకున్న టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు



సూరారం, వార్త మిర్రర్ డిసెంబర్ 01 : గురువారం సూరారం లోని కట్ట మైసమ్మ తల్లి దర్శనం చేసుకున్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గ టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ , 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, 126 డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, 130 డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మైనార్టీ నాయకులు రెహమాన్ లు కట్ట మైసమ్మ తల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అలాగే రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలవాలని అమ్మవారిని మొక్కారు. నియోజకవర్గ నాయకులు డివిజన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లో శ్రీ సాయిబాబా ఆలయంలో హారతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

ఎల్లమ్మబండ, వార్త మిర్రర్ డిసెంబర్ 01 : 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హారతి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, వాసుదేవరావు, రాములు గౌడ్, సంగమేష్, దేవేందర్, సతీష్, అర్వరవి, నాగేశ్వరరావు, సంపత్, బాలరాజు, సిహెచ్ భాస్కర్, రాజలక్ష్మి, స్వప్న, వరలక్ష్మి, పద్మ, అశ్విని, లక్ష్మమ్మ, కళ, సుజాత పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ రహిత సమాజం

### మొగుళ్లపల్లి సర్పంచ్ మోటే ధర్మన్న

మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : సమాజంలోని ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన కల్పించుకుని..ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మన్న సమాజానికి సూచించారు. ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల వైద్యాధికారి డాక్టర్ బొచ్చు జయపాల్ ఆదేశానుసారం గురువారం మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సర్పంచ్ ధర్మన్న మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు, ప్రజలు ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా ఎయిడ్స్ అనే మహమ్మారి వ్యాధి నుండి ప్రజలను రక్షించుకోవడానికి వైద్యులు నిరంతరం అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ వెంకటస్వామి, హెల్త్ ఎడ్యుకేటర్ రేష్మ, జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, సూపర్వైజర్ ధమాయాని, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశాలు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

### బిసి సంఘం మండల అధ్యక్షులు రాజు యాదవ్.. పోరు యాత్ర గోడపత్రికలు విడుదల

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్ 01/12 తెలకపల్లి తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని మెస్ చార్జీలను పెంచాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని మండల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాజు యాదవ్ అన్నారు గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష ధోరణికి వ్యతిరేకంగా ఈ నెల 2న మహబూబ్నగర్లో బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్ర, ఈ నెల 3న బీసీ విద్యార్థి యువజనుల పోరు యాత్ర ఉన్నందున అందుకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. బీసీలందరూ అధిక సంఖ్యలో పార్టీలకతీతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి బీసీ సంక్షేమ సంఘం నాయకులు కురుమయ్య ,రాము ,వెంకటేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు న్యాయ సేవలు

### అందించడమే న్యాయ సేవా సంస్థ లక్ష్యం.. రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి పౌర హక్కులు : జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 01/12 : తెలకపల్లి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ న్యాయ సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని నాగర్ కర్నూలు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి. రాజేష్ బాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా కోర్టు ఆధ్వర్యంలో న్యాయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రతి పౌరుడికి పౌర హక్కు, సమానత్వం, జీవించే హక్కు ఉన్నాయని అన్నారు. హక్కులకు భంగం కలిగినప్పుడు పేద ప్రజలు మహిళలు, జిల్లా లేదా మండల న్యాయసేవాధికార సంస్థలను ఆశ్రయించి సహాయం పొందాలని సూచించారు ప్రస్తుతం న్యాయ సేవలు ప్రజల ముంగిటకే వచ్చాయని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాలకు బృందాలుగా వెళ్లి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఆస్తి, భూ తగాదాలకు సంబంధించి కేసులకు చాలా మంది ఆర్థిక స్థోమత లేకపోయినప్పటికి అప్పులు చేసి న్యాయవాదిని ఏర్పాటు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన లేకపోవడం,తెలియక పోవడం వల్లనే ఆర్థిక భారం పడుతుందని, క్రిమినల్,సివిల్ కేసుల్లో కూడా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారానే న్యాయవాదికి ఫీజు చెల్లించి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. ఇప్పుడు జిల్లా న్యాయస్థానం పూర్తిగా నాగర్ కర్నూలు లోనే ఏర్పడిందన్నారు. ప్రజలకు సత్వర న్యాయమందించేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి అన్నారు. రైతులు భూములు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా పత్రాలను పరిశీలించుకొని బాండ్ పేపర్ రాయించుకోవాలన్నారు. రైతులబాండ్ పేపర్ రాయించుకోవాలన్నారు. రైతులు ఎవరు కూడా రోడ్లపై విత్తనాలను ఆరబెట్టుకోకూడదన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే ఏ అంశమైనా అది నేరమే అవుతుందన్నారు. రోడ్లపై వరి ఇతర ధాన్యాలు వేయడం వల్ల



ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయన్నారు. రైతులు విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వం అందించే సహకారంతో రైతు కల్లాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. న్యాయం ముందు అందరూ సమానులే అన్నారు. పురుగు మందులు, విత్తనాల కొనుగోలు విషయంలో జాగ్రత్త వహించాలని అన్నారు. రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మౌనిక మాట్లాడుతూ.... పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు ఉన్నాయని, ఇది భారత రాజ్యాంగం కల్పించిందని, మహిళలందరూ చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని, ప్రజల ముంగిటకే న్యాయ సేవలు అందుబాటులోకి వచ్చాయని వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గుప్తా, న్యాయవాదులు రాజశేఖర్, హర్షవర్ధన్ రావు, శ్యాం ప్రసాద్, రాంబాబు, హమీద్ అలీ, ఎంపిటిసి శివకుమార్ రెడ్డి, ఎస్సై ప్రదీప్ కుమార్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

### బిడివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపేల్లి బాలక్రిష్ణ

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : అమరవీరుల స్మారక భవనంలో డివైఎఫ్ఐ నారాయణపురం మండల కమిటీ కొత్త శ్రీకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపల్లి బాలక్రిష్ణ మాట్లాడుతూ,దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని అన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం దేశంలో నిరుద్యోగులకు, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోడీ ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఎక్కడ కూడా ఉద్యోగాలు కేటాయించడం లేదని అన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుర్వి కిరణ్, చెరుకు వెంకటేష్, వంగూరి సాయికిరణ్, గుండు నరసింహ, అంధోజు శివ శంకరాచారి తదితరులు పాల్గొన్నారు






## పోరాటాల వేగుచుక్క విద్యార్థి ఉద్యమాల దిక్సూచి : ఎస్.ఎఫ్.ఐ

### ఎస్.ఎఫ్.ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : ఎస్.ఎఫ్.ఐ భారత విద్యార్థి పెడరేషన్ 17వ జాతీయ మహాసభలు 2022 డిసెంబర్ 13-16 నుండి హైదరాబాద్ నగరంలో ఉద్యమాల గడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని ఠాకూర్ ఆడిటోరియంలో జరుగుతున్నాయి,కావున ఈ యొక్క మహాసభలను జయప్రదం చెయవాల్సిందిగా విద్యార్థులను కోరుతున్నామన్నారు,చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో దేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం ఎస్ ఎఫ్ ఐ ఉంది అని అన్నారు.విద్యార్థుల కోసం అనునిత్యం పోరాటం చేస్తూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతూన్నా ఏకైక సంఘం ఎస్.ఎఫ్.ఐ అని అన్నారు. భగత్ సింగ్,చే గువేర స్ఫూరితో విద్యార్థులు ఈ యొక్క జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

## జడ్పీ చైర్మన్ బాల సింగ్ కి అభినందనలు

### తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కర్తాల్ మండలంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు బహుజన సామాజిక ముద్దు బిడ్డ నాగర్ కర్నూల్ జిల్లా వైస్ జెడ్ పి చైర్మన్ బాలాజీ సింగ్ కి జడ్పీ చైర్మన్ పదవి బాధ్యతలు అప్పగించారు కావున వారికి తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ అభినందనలు తెలియ జేయడం జరిగింది



## ప్రమాదంలో కాలు కోల్పోయిన వ్యక్తికి ఆర్థిక భరోసా

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 1 : వెల్దండ మండల పరిధిలోని కుందారం గ్రామపంచాయతీ కి చెందిన కొర్ర లక్ష్మణ్ రోడ్డు ప్రమాదంలో తన రెండు కాలు కోల్పోయి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న గిరిజన కుటుంబానికి చెందిన కొర్ర లక్ష్మణ్‌కు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అండగా నేనున్నానని అంటూ 25.000 రూపాయలను సమకూర్చి బాధితునికి గురువారం ఐక్యత పౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అందించారు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఏమాత్రం అధైర్యం చెందకుండా ధైర్యంగా ముందు వెళ్లాలని భరోసా కల్పించారు. ఈశ్వర్ భాద్యా దాస్య అంక్య చందర్ జైపాల్ రవి అమ్రూ నాను వెంకటేష్ ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ కొండల్ యాదవ్ మహేష్ నాయక్ తోపాటు తదితరులు ఉన్నారు

# పేదల పక్షపాతి బడుగు బలహీనుల ఆశాజ్యోతి ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్ నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి యొక్క మరొక అద్భుత కృషి....నిరుపేద ప్రజలకు శుభవార్తను అందించారు.రామస్వామి గుట్ట వద్ద హౌసింగ్ సొసైటీ నిర్మాణ పూర్తి కి 30.కోట్ల రూపాయలను మంజూరు చేపించిన సందర్భంగా హుజూర్ నగర్ టిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. హుజూర్ నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి హుజూర్ నగర్ మునిసిపాలిటీ రామస్వామి గుట్ట లే ఔట్ వద్ద అసంపూర్తి గా ఉన్న గృహ సముదాయ నిర్మాణాన్ని పూర్తి చేయుటకు 30 కోట్ల రూపాయల అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ ఆర్డర్స్ ని ప్రభుత్వం నుండి మంజూరు చేపించుకొని, మొత్తం శాంక్షన్ ఆర్డర్స్ 98.51 కోట్లు కాగా 30 కోట్ల రూపాయలు హౌసింగ్ డిపార్ట్మెంట్ నుంచి సాంక్షన్ ఆర్డర్స్ ని దగ్గర ఉండి ఎమ్మెల్యే శాంక్షన్ జీవో ని తీసుకొచ్చిన సందర్భంగా టిఆర్ఎస్ పట్టణ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఇచ్చిన హామీలు చెప్పిన పనులు అన్ని దగ్గరుండి ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి హుజూర్ నగర్ నియోజకవర్గ రూపురేఖలను మారుస్తూ కాలంతో పోటీపడి అభివృద్ధిని కొనసాగిస్తూ హుజూర్ నగర్ నియోజక వర్గ ప్రభావాన్ని ఎంతో గొప్పగా పెంచడానికి రేయింబవళ్లు కష్టపడుతూన్న శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అభ్యుదయ రాజకీయ పిపాసి. ఆధునిక హుజూర్ నగర్ నిర్మాత..అభివృద్ధి ప్రదాత అని ప్రజలు ఆనందంతో చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి మార్కెట్ కి ఆడ్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి



బెల్లంకొండ అమర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంగ గాని శ్రీనివాస్ గౌడ్,టిఆర్ఎస్ జిల్లా నాయకులు గెల్లి రవి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అట్లూరి హరిబాబు కౌన్సిలర్లు గుండా ఫణి రామ్ రెడ్డి, జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, వీర్లపాటి భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు తండు హరికృష్ణ గౌడ్, కోళ్లపూడి దయాకర్, మలిదశ ఉద్యమకారుడు ఎడ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## జి.కే.టాలెంట్ టెస్ట్ విజయవంతం

### ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (ఏఐఎస్ఎస్)

దేవరకొండ డిసెంబర్ 01 వార్త మిర్రర్ : ఆలిండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఎనిమిది, తొమ్మిది,పదోవ తరగతి విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ ప్రతిభ పరీక్ష నిర్వహించారు.దేవరకొండ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో విద్యార్థులకు జి.కే.టాలెంట్ టెస్ట్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక వెలికి తీయడానికి ఇలాంటి పోటీ పరీక్షలు దోహదం చేస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్, ఉపాధ్యాయులు మహేందర్ కుమార్, జహంగీర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

### మంత్రి కేటీఆర్.. మునుగోడు లో ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశం



రంగారెడ్డి వార్త మిర్రర్ : ఉప ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేరుస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు గురువారం నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష సమావేశానికి మంత్రులు జగదీశ్ రెడ్డి ,ఎర్రబెల్లి దయాకర్, ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్ నియోజకవర్గానికి చెందిన 12 మంది ఎమ్మెల్యేలతో ఆయన హాజరై మాట్లాడారు నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే నిర్ణయం మేరకు ప్రజలకు అనుకూలమైన చోట ఏర్పాటు చేస్తామన్నారు చండూరు చౌటుప్పల్ మున్సిపాలిటీల అభివృద్ధికి 80 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు చండూరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు నియోజకవర్గం లో ఐదు సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు మునుగోడు నియోజకవర్గం బాధ్యత కేవలం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దే కాదని తమ సమిష్టి బాధ్యత అంటూ కేటీఆర్ పేర్కొన్నారు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు ఉమ్మడి నల్గొండ జిల్లాలో 402 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు కేటీఆర్ తెలిపారు నాలుగు చోట్ల చేనేత క్రస్టర్లు కూడా ఏర్పాటు చేస్తామన్నారు గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 కు 12 టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించి కేసీఆర్ని గుండెల్లో పెట్టుకున్నారని జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని మంత్రి కేటీఆర్ చెప్పారు

## నల్గొండ జిల్లాజిల్లా సాంస్కృతిక కన్వీనర్ గా గిరి యాదయ్య ఏకగ్రీవం



డిండి డిసెంబర్ 01 వార్త మిర్రర్ : నవంబర్ 27,28వ తేదిలలో మిర్యాలగూడ లో జరిగిన టి ఎస్ యు టి ఎఫ్ నల్గొండ జిల్లా మహాసభలలో జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గా గిరి యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి. ఎఫ్.డిండి మండల శాఖ అధ్యక్షులు జి.రామారావు,ఉపాధ్యక్షులు ఎం.సుజాత, ప్రధానకార్యదర్శి నారోజు పవన్,కోశాధికారి వి.శ్రీనయ్య,మహిళ కన్వీనర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారి బిసిలకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 01 : పెద్ద పల్లి జిల్లా బి సి సంక్షేమ శాఖాధికారి జాలి రంగా రెడ్డి స్థానిక స్టడీ సెంటర్ ను సందర్శించి అక్కడ చదువు కుంటున్న విద్యార్థులను అనుచిత వ్యాఖ్యలు చేయడం సరియైన పద్ధతి కాదని వారు తక్షణమే బి సి లకి క్షమాపణ చెప్పాలని బి సి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా బి సి అధికారి హోదాలో ఉండి విద్యార్థుల పట్ల అనుచిత వ్యాఖ్యలు వారి మాటల్లో ... దొంగలు అనడం , మీకు రాబోయే రోజుల్లో ఉద్యోగాలు రావని ఎక్కడ వస్తాయని చిన్న చూపు చూసిన అధికారిని జిల్లా కలెక్టరు తక్షణమే స్పందించి బి సి అధికారిని సస్పెండ్ చేయాలని , మరియు విద్యార్థుల కి మానసిక దైర్యాన్ని , పిల్లల్లో ఆత్మ స్తైరంను పెంపొందించేలా స్టడీ సెంటర్ ను సందర్శించి విద్యార్థుల ఉన్నత చదువుల కి కృషి చేయాలని కోరారు. బి సి ల పట్ల ప్రభుత్వ అధికారులు అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు . ఇట్టి సమావేశం లో బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసి పెద్ది శ్రీదర్ రాజు. యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్ర ప్రసాద్ , రాష్ట్ర నాయకులు నోముల శ్రీధర్ రావు , పెద్ద పల్లి విద్యార్థి సంఘం అధ్యక్షులు పిట్టల రమేష్ యువజన సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## మాల్ గడ్డ ముత్యాలమ్మ దేవాలయంలో అయ్యప్ప మహా పడిపూజ

### ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ శ్రీను నాయక్

దేవరకొండ డిసెంబర్ 01 వార్త మిర్రర్ : మాల్ గడ్డ ముత్యాలమ్మ దేవాలయంలో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించిన సర్పంచ్ ల సంఘం గౌరవ అధ్యక్షులు మునుకుంట్ల విద్యావతి-వెంకట్ రెడ్డి ,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీను నాయక్.. ఈ మహా పడిపూజ లో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. మహా పడిపూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగాసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీను నాయక్ ను గురు స్వాములు గ్రామ పెద్దలు శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ శ్రీ శ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించడం చాలా ఆనందకరమైన విషయం అని తెలిపారు. ఈ మహా పడిపూజలో మర్రి చెట్టు తండా, చుట్టుపక్కల తండా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా పొరపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాల్ గడ్డ ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ మహా పడిపూజ లో భాగస్వాములైన స్థానిక సర్పంచులు మడమడక సర్పంచ్ ఆంజనేయులు, కట్టకొమ్ము తండా సర్పంచ్ శివయ్య, దుబ్బతండా సర్పంచ్ చంద్రి-లక్ష్మణ్ నాయక్, అనంతరం వారికి ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్ నాయక్, గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే కృషి

### నారాయణపూర్ గ్రామంలో టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం



సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్ : జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే హెచ్- 143) ఎల్లవేళలా కృషి చేస్తుందని జిల్లా యూనియన్ నాయకులు శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం సంస్థాన్ నారాయణపురం గ్రామ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉందని ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను యూనియన్ జర్నలిస్టులకు అందే విధంగా తగిన చర్యలు తీసుకుందన్నారు. కరోనా కష్టకాలంలో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొని కరోనా బారిన పడిన జర్నలిస్ట్ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావాలంటే యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక జర్నలిస్టు సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకూర యాదయ్య, చిలువేరు వీరేశం, కర్నాటి చందర్, ఉప్పల వెంకటేష్, ఎస్.కె పాషా, కొండ శ్రీకాంత్, గంగాపురం సాయి, బాకారం నాగర్జున, చిలువేరు రమేష్, సికిలమేల్ల ప్రభాకర్, మందుగుల సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం

### సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

### టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ డిసెంబర్ 01 వార్త మిర్రర్ : పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం అందించడం ప్రభుత్వం లక్ష్యం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవర కొండ నియోజకవర్గానికి చెందిన 6మందికి రూ.6.50లక్షల సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కులను బాధితులకి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు.ఆపదలో సీఎం సహాయ నీధి ఆపద్బంధువునిగ అదు కుంటుంది అని ఆయన తెలిపారు మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బ ందులు పడుతున్న ఎనో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుం ది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినిమ్గెగపర్చుకొవాలి అని ఆయన అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు దేశానికి ఆదర్శం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు.అభివృద్ధి లో, సంక్షే మంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింద న్నారు.ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమ ఫలం ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయని,రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్,రైతు భీమా.రైతు బంధు పథకాలు,మిషన్ భగీరథ,కాళేశ్వరం లాంటి గొప్ప ప్రాజెక్టు టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం అయిందని అయన తెలిపారు.పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.టిఆర్ఎస్ ప్రభుత్వంతో గ్రామాల రూపు రేఖలు మరాయి అని, తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి పల్లె ప్రగతిలో గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని ఆయన తెలిపారు.ప్రజల్లో ఒక నమ్మకాన్ని ,భరిసాను ఈ ప్రభుత్వం నింపిందని అన్నారు.జడ్పీటీసీ మారుపాకుల సురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య, టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బోడ్డుపల్లి కృష్ణ,టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం దేవరకొండ మండల అధ్యక్షుడు జెల్ల రేణు గౌడ్,కసిరెడ్డి రవీందర్ రెడ్డి,వంకునవత్ బిక్కు,రేపాని ఇద్దయ్య,సామల రవి, SK బషీర్,రాజ్ కుమార్,దూడ బావోజి,రవి,శంకర్ నాయక్,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లిఉప్పల్ ఎమ్మెల్యే వెంటనే యాదవ జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### యాదవ మహాసభ నాయకులు



హైదరాబాద్, వార్త మిర్రర్ : చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పై ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా యాదవ జాతి భగ్గుమంది. అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్ పిలుపుమేరకు గురువారం సంగారెడ్డి జిల్లా తెల్లపూర్ గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఐలేష్ యాదవ్, జాతీయ యువజన కోఆర్డినేటర్ గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ లు మాట్లాడుతూ సోమవారం చర్లపల్లి డివిజన్ లో దోబీ ఘాట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవికి ఆహ్వానం లేకుండా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభిస్తుండగా చర్లపల్లి డివిజన్ స్థానికులు బొంతు శ్రీదేవికి ప్రోటోకాల్ ప్రకారంగా చెప్పాల్సిన అవసరం ఉందని వారితో వారించగా వెంటనే బేతి సుభాష్ రెడ్డి అగ్రకుల అహంకారంతో గొల్లఎక్కిరిది అని దూషించి, నేను తలుచుకుంటే దాన్ని వెంటనే 10 వేలు ఇస్తే చంపేస్తారని బెదిరింపు అహంకారపూరిత అనుచిత వాక్యాలు చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే. యాదవ జాతి ఆడబిడ్డను అవమానించిన అగ్రకుల అహంకారి బేతి సుభాష్ రెడ్డి ఒక బీసీ మహిళను అందులో ప్రజా ప్రతినిధిని పరుష పదజాలంతో మాట్లాడం ఎమ్మెల్యే పదవిని అవమానించడమే. బీసీలంత ఏకమైతే రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో సుభాష్ రెడ్డికి డిపాజిట్ గలంతు చేసే సత్తా బీసీలకు ఉంది అని వారు గుర్తుచేశారు. కావున ఉప్పల్ ఎమ్మెల్యే వెంటనే భేషరత్తుగా బొంతు శ్రీదేవికి మరియు యాదవ జాతికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా సంగారెడ్డి జిల్లలో యాదవులంతా ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని, అవసరం అయితే మా రాష్ట్ర కార్యవర్గ నాయకులతో చర్చించి రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో మా తరుపున యాదవ మరియు బీసీ అభ్యర్థులను పోటీలో నిలబెట్టి సుభాష్ రెడ్డిని ఒడించేవరకు శ్రమిస్తామని వారు హెచ్చరించారు. వెక్తిగత దుషనాలకు పాల్పడిన అయా రాజకీయ పార్టీ నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయా పార్టీల అధ్యక్షులను ఈ సమావేశం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ యువజన కోఆర్డినేటర్ గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్,జిల్లా అధ్యక్షులు పెరుగు ఐలేశ్ యాదవ్, పెరుగు చంద్రయ్య యాదవ్, మల్లేశ్ యాదవ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రాజబోయిన సంతోష్ యాదవ్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ యాదవ్, యువజన కార్యదర్శి వివేక్ యాదవ్, హరీష్ యాదవ్, బాబులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038